ఆదివారం

# ప్రజాశక్తి

మార్చి 16, 2003





# పరీక్షలే పరీక్షలు...



# హ్యాపీబర్త్‌డే

(16-3-2003నుండి 22-3-2003వరకు)

అరవింద్‌కుమార్
మార్చి-16
జయశ్రీ-బస్వరాజ్
మెదక్

జుఫీషాన్
మార్చి-16
అమునా-అజమ్
బాలాజీనగర్-నెల్లూరు

అవినాశ్
1సం॥, 16.3.2002
లత-రాములు
కవాడిగూడ- హైదరాబాద్

కృష్ణశ్రీ
10సం॥18.3.1993
లక్ష్మీదేవి-శ్రీనివాసులురెడ్డి
కమలాపురం-కడప

వంశీ
సురేఖ-యాదయ్య
రంగారెడ్డి

ఎం.విశాలాక్షి(విశాలి)
1సం॥,20.3.2002
నిర్మల-రమేష్
మర్రిగూడ-నల్లగొండ

పి.శ్రావణ్‌కుమార్
2సం॥, 20.3.2001
జ్యోతి-శేఖర్
పస్పుల-మహబూబ్‌నగర్

ఎ.రమ్యక్రిష్ణారెడ్డి
6సం॥, మార్చి-1996
వన్నూరమ్మ-నారాయణరెడ్డి
పామిడి-అనంతపురం

షేక్ ఇమ్రాన్ సిద్ధిఖ్
2సం॥, 20.3. 2001
హుసేన్‌బీ-మదార్‌వలి
ఏ.కోడూరు-కర్నూలు

యు. గీతాంజలి
2సం॥ 21.3. 2001
లక్ష్మణస్వామి
ముజఫర్ నగర్-కర్నూలు

కావ్యవినీత
6సం॥, 21.3.1997
విమల-బాలశౌరి
విశాఖపట్నం

ఎస్.పూజిత
3సం॥21.3.2000
అంజని-జగన్
గడ్డిపాడు-కృష్ణా

ఎ.శివకుమార్
5సం॥, మార్చి-1998
జ్యోతి- రఘు
తడ్కపల్లి-మెదక్

ఎం.ఎన్. కిరణ్ కుమార్
8సం॥ 21.3. 1995
వెంకటక్రిష్ణమ్మ-పుల్లయ్య
లింగ గుంట-నెల్లూరు

మధుసూదన్
లావణ్య-రవి
అమడాపూర్-రంగారెడ్డి

ఆర్.భానుజ
5సం॥22.3.1998
ప్రసూన -నాగబాబు
స్టేషన్‌ఘన్‌పూర్-వరంగల్

రెండు కళ్ళను వేర్వేరుగా తుడవాలి. బేబీ ఏడవకపోతే స్టిమ్యులేట్ చేసి ఏడిపించాలి. దీనివల్ల త్వరగా ఊపిరితిత్తులు పని చేయడం ప్రారంభిస్తాయి. అయినా శిశువు ఏడవకపోతే వెంటనే వైద్యుని సంప్రదించాలి.

**శిశువుకు పాలుపట్టడం ఎప్పటి నుంచి ప్రారంభించాలి ? తల్లిపాలు పట్టకూడని సందర్భాలేమైనా వున్నాయా? తల్లిపాలు పోతపాలకంటే ఏ విధంగా మేలైనవి ?**

బిడ్డపుట్టిన మొదటి గంటలోపలే తల్లిపాలు పట్టడం ప్రారంభించాలి. సిజేరియన్ ఆపరేషన్ జరిగితే 4 గంటల అనంతరం పాలు పట్టించాలి. తల్లులు పాలు పట్టడం ఎంత త్వరగా ప్రారంభిస్తే, అంత త్వరగా పాలు పడతాయి. ఇక తల్లిపాలు పట్టకూడని సందర్భాల విషయానికి వస్తే, తల్లులకు క్షయవ్యాధి, తీవ్రమైన గుండె జబ్బులు, తీవ్ర రక్తహీనత, సైకోసిస్ వంటి వ్యాధులున్నప్పుడు స్థనాలకు సంబంధించి, ఎక్యూట్ మాస్టైటిస్, ఏబ్సిస్ నిపుల్స్ సరిగా లేనప్పుడు బిడ్డకు స్థనమివ్వకూడదు.

తల్లిపాలే బిడ్డకు సంపూర్ణఆహారం. బిడ్డకు 4 నెలల వరకు తల్లిపాలు తప్ప ఇంకేమీ ఇవ్వనక్కరలేదు. తల్లిపాలలో బిడ్డ పెరుగుదలకు అవసరమైన పోషక పదార్థాలన్నీ వుంటాయి. అంతేకాక తల్లిపాలు స్వచ్ఛమైనవి. కల్తీ చేయడానికి వీలులేనివి. సురక్షితమైనవి. సులభంగా, సాధారణ ఉష్ణోగ్రత వద్ద బిడ్డకు అందుతాయి. తేలికగా జీర్ణమవుతాయి. విరేచనం సాఫీగా అవడానికి దోహదపడతాయి.

అదే పోతపాలు అయితే తగు పాళ్ళలో కలపడం తెలియాలి. తగిన స్టెరిలైజేషన్ పద్ధతులను పాటించాలి. ఇవన్నీ ఖర్చుతోను, శ్రమతోను కూడుకున్నవి. కనుకనే తల్లిపాలు పోతపాలకంటే ఎంతో మేలైనవి.

**✈ కొలెస్ట్రమ్ (ముర్రుపాలు) అంటే ఏమిటి? వీటి ప్రాముఖ్యత ఏమిటి ?**

కాన్పు అనంతరం మొదటి రోజు వచ్చే ముర్రుపాలనే శాస్త్రీయ పరిభాషలో 'కొలెస్ట్రమ్' అంటారు. లేత పసుపురంగులో మందంగా వుండే ఈ పాలు పసిబిడ్డల ఆరోగ్యానికి అత్యంత అవసరమైనవి. ఈ పాలలో పిల్లల్లో వ్యాధుల్ని నియంత్రించే ఇమ్యునోగ్లోబిన్ విన్‌లు, లాక్టోఫెరిన్, నింఫోసైట్స్, మాక్రోఫేజెస్, ఇంటర్ ఫెరాన్‌లు, లైసోజైమ్స్, ఎంటిస్ట్రెప్టో కోకల్ ఫ్యాక్టర్స్ వంటి ఎన్నో సూక్ష్మ జీవనాశక పదార్థాలుంటాయి. మరో మాటలో చెప్పాలంటే ఈ కొలెస్ట్రమే బిడ్డకు మొట్టమొదటి టీకా!

**✈ విచెస్ మిల్క్ అంటే ఏమిటి? కారణాలేమిటి ?**

కొందరు శిశువులలో తల్లి నుంచి రక్తం ద్వారా వచ్చిన హార్మోనుల కారణంగా బ్రెస్ట్ పెరగడం జరుగుతుంది. వాటి నుంచి పాలవంటి పదార్థం వస్తుంటుంది. దీనినే విచెస్ మిల్క్ అంటారు. దానికి ఎలాంటి చికిత్సా అవసరం లేదు. శిశువుల బ్రెస్ట్ 2-4 వారాల వ్యవధిలో మామూలుకు వచ్చేస్తుంది.

**✈ శిశువులకు పుట్టుకతో వచ్చే అవయవ నిర్మాణ లోపాలకు, వ్యాధులకు కారణాలేమిటి? వీటిని నివారించే వీలున్నదా ?**

శిశువులో సాధారణంగా కనిపించే అవయవ నిర్మాణ లోపాలలో గుండెకు, జీర్ణ వ్యవస్థకు, శ్వాస వ్యవస్థకు, జెనటోయురినరీ వ్యవస్థకు సంబంధించినవి ఎక్కువగా ఉంటున్నాయి. వీటికి కారణాలు ఇవి అవి కచ్చితంగా చెప్పడం సాధ్యం కానప్పటికీ గర్భస్థ దశలో తల్లులు స్ట్రెస్‌కు గురి కావడం, పోషకాహార లోపాలు, రూబెల్లా, సిఫిలిస్ వంటి వ్యాధులకు గురి కావడం, ఎక్స్‌రేలు తీయించుకోవడం, ఆల్కహాల్, లిథియం, థాలిడోమైడ్, స్ట్రెప్టోమైసిన్, ఈస్ట్రోజెన్, ఆండ్రోజెన్స్ వంటి మందులు వాడడం, డి.డి.టి. ఆర్సెనిక్, లెడ్ వంటి రసాయన పదార్థాలకు ఎక్స్‌పోజ్ కావడం, కొన్ని రకాల హార్మోనులు, దెబ్బలు తగలడం వంటివి కారణాలు కావచ్చునని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. వీటితో పాటు తల్లులకు డయాబెటిస్ వ్యాధి ఉండడం, రక్తపోటు వుండి గర్భవతిగా వున్నప్పుడు గుర్రపు వాతానికి గురికావడం, జాండిస్‌కు గురికావడం, మేనరిక వివాహాల వంటివి కూడా కారణం కావచ్చు. పైన పేర్కొన్న విషయాలన్నింటిలో ముందునుంచే అంటే గర్భస్థ దశలోని మొదటి పన్నెండు వారాలలో తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నియంత్రించే వీలున్నది.

**✈ ఎస్ఫిక్సియా నియోనాటోరమ్ అంటే ఏమిటి ? కారణాలేమిటి? ఎలా నివారించవచ్చు ?**

శిశువు పుట్టిన వెంటనే శ్వాస వ్యవస్థ పని చేయడం ప్రారంభించకపోవడాన్నే ఎస్ఫిక్సియా నియోనాటోరమ్ అంటారు. తల్లిగర్భంలోనే శిశువుకు సరిగా ఆక్సిజన్ అందకపోవడం, తల్లికి తీవ్ర రక్తహీనత, గుండె జబ్బులు, షుగర్ వ్యాధి, ప్లాసెంటా ప్రసవానికి ముందే యుటెరస్ నుంచి వేరుకావడం, మొదలైన కారణాలతో పాటు, ప్రసవ సమయంలో అంబిలికల్ కార్డు కంప్రెస్ కావడం, ఎక్కువ సేపు ప్రసవ నొప్పులకు గురి కావడం, శిశువు తలలో రక్తస్రావం జరగడం, మెదడులోని రెస్పిరేటరీ సెంటర్స్‌ను, తల్లితీసుకునే ఫెథిడిన్ వంటి మందులు డిప్రెస్ చేయడం

వంటివి ఎస్ఫిక్సియా నియోనాటోరంకు కారణాలవుతున్నాయి. దీని నుంచి శిశువును రక్షించుకోవాలంటే నిపుణులైన వైద్యుల పర్యవేక్షణ ఎంతైనా అవసరం. అసలీ సమస్య రాకుండా ముందుగానే నిరోధించాలంటే గర్భం వచ్చినప్పటి నుంచి రెగ్యులర్‌గా హెల్త్‌చెకప్ చేయించుకుంటూ ఉంటే మంచిది. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే మెదడుకు సరిగా ఆక్సిజన్ అందక తీవ్ర మానసిక, శారీరక లోపాలకు గురి కావలసి వస్తుంది. కనుక అశ్రద్ధ ఏ మాత్రం మంచిది కాదు.

**✈ మెకోనియం ఏస్పిరేషన్ సింద్రోమ్ అంటే ఏమిటి? దీన్ని ఎలా నివారించవచ్చు ?**

శిశువులు మొదటి రెండు మూడు రోజులు విసర్జించే మలాన్ని 'మెకోనియం' అంటారు. ఇది సాధారణంగా బైల్ పిగ్‌మెంట్స్‌తో మిళితమై, ఆకుపచ్చ నల్లని రంగుల మిశ్రమంగా కనిపిస్తుంది. కొందరు శిశువులు తల్లి గర్భంలోనే కొన్ని అసాధారణ పరిస్థితులలో విసర్జిస్తారు. ఇది ఉమ్మనీరుతో కలుస్తుంది. ఫలితంగా ఇది బిడ్డ ముక్కులోకి, నోటిలోకి ప్రసవ సమయంలో వెళుతుంది. ప్రసవించిన వెంటనే శిశువు ఏడవగానే శ్వాస వ్యవస్థ ప్రారంభమై మెకోనియంలో కలిసివున్న ఉమ్మనీరు ఊపిరితిత్తులలోకి పోతుంది. ఫలితంగా న్యుమోనియా వస్తుంది. దీనినే మెకోనియం ఎస్పిరేషన్ సింద్రోమ్ అంటారు.

**✈ ఇంకుబేటర్ అంటే ఏమిటి ? దీని ఉపయోగం ఏమిటి ?**

తల్లి గర్భంలో శిశువు పొందే వాతావరణాన్నే, బాహ్యంగా శరీరం వెలుపల కృత్రిమంగా శిశువుకు అందించేలా రూపొందించే పరికరాన్నే ఇంకుబేటర్ అంటారు. నెలలు నిండకముందే పుట్టిన శిశువుల పాలిట ఇదొక వరమనే చెప్పాలి.

**✈ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింద్రోమ్ లేదా హైలీన్‌మెంబ్రెన్ డిసీజ్ అంటే ఏమిటి ?**

ఇది సాధారణంగా నెలలు నిండకముందే పుట్టిన శిశువులలో కనిపిస్తుంది. నెలలు నిండకముందే శిశువు పుట్టడం వల్ల, శిశువు ఊపిరితిత్తులు బాగా అభివృద్ధి చెంది ఉండవు. ముఖ్యంగా ఊపిరితిత్తులు పని చేయడానికి సర్‌ఫాక్టెంట్ అనే పదార్థం అవసరమవుతుంది. ఈ పదార్థం ఈ శిశువుల్లో తగినంత పరిమాణంలో వుండదు. అందువల్ల శిశువు ఊపిరి పీల్చుకోవడం చాలా కష్టమవుతుంది. దానినే రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింద్రోమ్ లేదా హైలీన్ మెంబ్రెన్ డిసీజ్ అంటారు.

**✈ శిశువుల్లో సాధారణంగా కనబడే వాంతులు, విరోచనాల గురించి తెలియజేస్తారా ?**

శిశువుల్లో పాలు తాగిన వెంటనే వాంతులు కావడం, రోజుకు 3-4 సార్లు విరోచనం కావడం సహజంగానే పరిగణించాల్సి ఉంటుంది. 3-4 సార్లు మించి విరోచనాలు అయితే దాన్ని అనారోగ్య లక్షణంగా గుర్తించాలి. వైద్యుని సంప్రదించాలి. ఇక వాంతుల విషయానికి వస్తే, శిశువు పాలు తాగేటప్పుడు గాలిని కూడా మింగుతుంది. ఈ గాలి జీర్ణాశయాన్ని చేరుతుంది. పాలు తాగించిన వెంటనే శిశువును పడుకోబెట్టకండి. బుజాన వేసుకొని వీపుమీద జోకొడుతూ త్రేపించాలి. దానివల్ల పొట్టలోని గాలి బయటకు వస్తుంది. తర్వాత వాంతులు అయ్యే అవకాశాలు బాగా తగ్గిపోతాయి. అయినా రోజుకు అయిదారుసార్లు వాంతులు అవుతుంటే వైద్యుని సంప్రదించాలి.

**✈ కంగార్డు మెథడ్ అంటే ఏమిటి? దాని ఉపయోగం ఏమిటి ?**

కంగార్డు ప్రసవానంతరం పిల్లను కొంతకాలం శరీరాన్ని అంటిపెట్టుకునేలా, సహజంగానే వున్న శాక్‌లో పెంచుతుంది అన్న విషయం మనందరకు తెలిసిందే. అదే విధంగా శిశువు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు, తల్లి శరీరానికి అంటిపెట్టుకునేలా, (రెండు స్తనాల మధ్య) తల్లి శిశువును ఉంచుకుంటే ఎలా ఉంటుందోనని శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. దానినే కంగార్డ్ మెథడ్ అంటారు. ఈ పద్ధతి నెలలు నిండకముందే పుట్టిన శిశువులకు ఎంతగానో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది విజయవంతం అయితే ఇంకుబేటర్‌ల అవసరం ఉండకపోవచ్చు. ◆

# పొగతాగని సమాజం సాధ్యమేనా?

* అంపశయ్య నవీన్

"నువ్వు మళ్ళీ స్మోకింగ్ మొదలెట్టావా?" అన్నాను మా ఇంటికొచ్చి సోఫాలో కూర్చొని సిగరెట్ వెలిగించి దర్జాగా రింగురింగులుగా పొగ వదుల్తున్న మిత్రుడు తిరుపతయ్యతో.

"అప్పుడప్పుడు స్మోకింగ్ చెయ్యకపోతే ఏదో పోగొట్టుకున్నట్టుగా ఉంటుంది నవీన్!" అన్నాడు తిరుపతయ్య.

"అది కేవలం నీ మనస్సు సృష్టించుకుంటున్న ఒక సాకు. సిగరెట్ తాగకపోవటం వల్ల నువ్వేమీ పోగొట్టుకోవడం లేదు. తాగి పోగొట్టుకుంటున్నావు".

"ఏం పోగొట్టుకుంటున్నానంటావు?"

"నీ ఆరోగ్యాన్ని... నీకోసారి స్ట్రోకొచ్చిన విషయం అప్పుడే మరచిపోయావా? అప్పుడు డాక్టర్లేం చెప్పారు ? స్మోకింగ్ మానెయ్యమని స్ట్రిక్టుగా చెప్పలేదూ?"

"చెప్పారు.. డాక్టర్లు అలాగే చెబుతార్లే.. సిగరెట్ తాగుతున్న వాళ్ళందరికీ స్ట్రోకొస్తున్నదా ఏమిటి;? నాలాంటి దౌర్భాగ్యులకెవరికోవస్తుంది. స్ట్రోకొచ్చిన తర్వాత నేను "ఆంజియోప్లాస్టీ" ఆపరేషన్ చేయించుకున్నాను కదా! ఇప్పుడు నా ఆరోగ్యం చాలా బావుంది.. అందుకని అప్పుడప్పుడు నీలాంటి క్లోజ్‌ఫ్రెండ్ దగ్గరకొచ్చినపుడు సరదాగా సిగరెట్ కాల్చబుద్ధవుతుంది."

"దిసీజ్ వెరీబ్యాడ్! సిగరెట్ పూర్తిగా మానివేసిన వాడివి అలాగే శాశ్వతంగా మానెయ్యాల్సింది.. మళ్ళీ మొదలెట్టడం దారుణం.. నా దగ్గరకొచ్చినప్పుడే నీకు సిగరెట్ కాల్చబుద్ధయితే నువ్వు నా దగ్గరకు రావడం మానేసినా ఫరవాలేదు. కాని సిగరెట్ కాల్చడం మాత్రం మానెయ్యి."

"సిగరెట్ కాల్చడం మానెయ్యడం పెద్ద కష్టమైన పనేం కాదు. నేను చాలాసార్లు మానేశానని నీకు తెలుసు కదా!"

"జోకా? నాకస్సలు నవ్వురావడం లేదు. ఇలాంటి జోక్స్ చాలా పాతబడిపోయాయి... చాలాసీరియస్‌గా చెబుతున్నాను.... నువ్వు సిగరెట్ తాగడం మానెయ్యాలి.."

"చూద్దాంలే..." అంటూ వెళ్ళిపోయాడు తిరుపతయ్య.

కొద్దిరోజుల తర్వాత తిరుపతయ్యకు మైల్డ్‌గా మరోసారి స్ట్రోకొచ్చిందని, హాస్పిటల్‌లో జాయిన్ చేశారని తెలిసింది. అతన్ని చూడటానికి వెళ్ళాను.

"బాగానే ఉన్నానని దర్జాగా మళ్ళీ సిగరెట్ కాల్చడం మొదలెట్టావు? ఇప్పుడేమయ్యిందో చూశావా?" అన్నాను.

"కొలస్ట్రాల్ లెవెల్ పెరిగిందంటున్నారు... అది స్మోకింగ్ వల్లనే జరిగిందంటావా?" అన్నాడు తిరుపతయ్య.

"ఇంకా సందేహమా? ఇప్పటికైనా సిగరెట్లు కాల్చడం మానేస్తావా?"

"మానెయ్యక తప్పుతుందా? కొంతకాలం బతకాలికదా!"



అప్పట్నుంచీ ఆయన సిగరెట్లు కాల్చడం మానేశాడు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి కొంచెం మెరుగు కాగానే మళ్ళీ మొదలెట్టడన్న నమ్మకమేమీ లేదు.

సిగరెట్లు తాగడం వల్ల ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మందికి గుండెపోటో, క్యాన్సరో వచ్చి చనిపోతున్నారని వార్తాపత్రికలు ఘోషిస్తూనే ఉన్నాయి. వివిధ దేశాల ప్రభుత్వాలు ప్రజల్ని సిగరెట్లు తాగొద్దని ఉద్బోధిస్తూనే ఉన్నాయి. అయినా ప్రజలు.. ముఖ్యంగా యువతరం సిగరెట్లకు అలవాటు పడ్తూనే ఉన్నారు. ఫలానా సిగరెట్ తాగండని ఆయా సిగరెట్ల బ్రాండ్లను తయారు చేసే కార్పొరేట్ కంపెనీ వాళ్ళు వార్తాపత్రికల్లోనూ, టీవీల్లో సినిమాతారలతో లేక అందమైన మోడల్స్‌తో చాలా ఆకర్షణీయమైన రంగురంగుల అడ్వర్టయిజ్‌మెంట్లను ప్రకటిస్తూ, 'పొగ తాగడం హానికరం' అని చట్టరీత్యా ప్రజలకు తెలియజేయాల్సిన హెచ్చరికను మాత్రం ఎవరికీ కనిపించనంత చిన్నదిగా ముద్రిస్తున్నారు. సిగరెట్ల అడ్వర్టయిజ్‌మెంట్ల ప్రభావం ప్రజల మీద ముఖ్యంగా యువతరం మీద చాలా ఎక్కువగా ఉంటుందని' అనేక పరిశోధనల ఫలితాలు ధృవపరచాయి. ఒకప్పుడు "హంఫ్రీబోగార్ట్" అనే హాలీవుడ్ నటుడంటే అప్పటి యువతరానికి పిచ్చి ఆకర్షణ ఉండేది. హంఫ్రీ బోగార్ట్ నటించిన సినిమాలన్నింట్లోనూ ఆయన చాలా స్టయిలిష్‌గా సిగరెట్ తాగుతూ కనిపించే వాడు. అలా సినిమాల్లో హంఫ్రీబోగార్ట్ సిగరెట్ తాగటాన్ని చూసి ఆ రోజుల్లో కొన్ని లక్షల మంది యువకులు సిగరెట్లు తాగటానికి అలవాటు పడ్డారు! చాలా చిన్న వయస్సులోనే ఈ "హంఫ్రీబోగార్ట్" కాన్సర్‌తో చనిపోయాడన్న విషయాన్ని సిగరెట్ ప్రేమికులు మరచిపోయారు.

మన దేశంలో కూడా సినిమాతారలు సినిమాల్లో సిగరెట్లు తాగడం చూసో లేదా సినిమా తారలు ఫలానా సిగరెట్లు తాగండని చెప్పే యాడ్స్‌నో చూసి సిగరెట్లు తాగడానికి అలవాటు పడే యువకులు కొన్ని లక్షల మందుంటారని ఒక అంచనా! భారతీయ సినిమాల్లో తప్పనిసరిగా ఎక్కువగా హీరోను, కొన్ని సినిమాల్లో అయితే హీరోయిన్ను కూడా పొగపీలుస్తున్నట్లు చూపిస్తారు. ఒకప్పుడు రాజ్‌కపూర్‌ను చూసో, దిలీప్ కుమార్‌ను చూసో, దేవానంద్‌ను చూసో, రాజేష్ ఖన్నాను చూసో యువకులు వాళ్ళలాగే సిగరెట్లను పీల్చడానికి అలవాటు పడ్తుండేవాళ్ళు. ఇప్పుడయితే అమితాబ్‌బచ్చన్, అమీర్‌ఖాన్, షారుఖ్‌ఖాన్ లాంటి వెండి తెర వేల్పులను చూసి యువతరం సిగరెట్లు తాగుతున్నారు. గత పన్నెండు సంవత్సరాల్లో మన సినిమాల్లో మన అగ్రశ్రేణి నటీనటులు 62 రకాల లేక బ్రాండ్ల సిగరెట్లను కాల్చినట్లుగా చూపించారని, దీనివల్ల లక్షల మంది యువకులు సిగరెట్లు తాగడమనే వ్యసనానికి బానిసలయ్యారని ప్రపంచ ఆరోగ్యసంస్థ - వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్ఓ) తెలియజేసింది. దీనివల్ల ఒక దేశ ప్రజలకు ఎంత అనర్థం కలుగుతున్నదో అందరికీ తెలుస్తూనే ఉన్నప్పటికీ ఎవ్వరూ ఏమీ చెయ్యలేకపోవడం అత్యంత దురదృష్టకరం.

సినిమాతారలెవ్వరూ "ఫలానా సిగరెట్ కాల్చండి!" అంటూ యాడ్స్‌లో కనిపించకూడదని ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావలసిన అవసరం ఉందనిపిస్తున్నది. అలాగే సినిమాల్లో హీరోలు సిగరెట్ తాగడాన్ని నిషేధించాలన్న వాదం కూడా ఉంది. ముఖ్యంగా సిగరెట్ తాగటాన్ని మరీ ఆకర్షణీయంగా - అదేదో మహాఘనకార్యమన్నట్టుగా చూపించడాన్ని తప్పకుండా నిషేధించాలని సెన్సార్ బోర్డు మెంబర్స్‌కి ప్రభుత్వం సూచనలివ్వాలి.

పొగతాగటానికి సంబంధించిన చట్టాలు చాలానే ఉన్నాయి. ఇటీవలనే పబ్లిక్ ప్లేసెస్‌లో సిగరెట్లు తాగడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం చేసింది. కానీ ఇది ఎంతవరకు అమలు జరుగుతున్నదన్న విషయాన్ని పట్టించుకునే వారేరి? ప్రజలందరి సహకారం లేనంతకాలం, ప్రజలందరూ హృదయ పూర్వకంగా ఆమోదించనంతకాలం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా ఆ చట్టాలు కాగితాలకే పరిమితమైపోతాయి.

పొగతాగడం విషయంలో ఇటీవలి కాలంలో కొంత మార్పు వచ్చిన మాట నిజమే. స్మోకర్ల సంఖ్య కొంచెం తగ్గినట్లుగా కనిపిస్తున్నది. కాని ఇది సరిపోదు. స్మోకర్లనే వాళ్ళే లేని సమాజం రావాలి. దీనికోసం ప్రజలూ, ప్రభుత్వమూ, స్వచ్ఛంద సంస్థలూ చాలా కఠినంగా వ్యవహరించక తప్పదు. ◆

## అద్దుదామా!



## ఇదేం గ్లాసు బాసు!

...రం చెప్పిన ప్రకారం గంతులు వేసే గ్లాసు గురించి
... మొదట నాలుగు లావుపాటి పుస్తకాలను ఒక దానిమీద
...టికి ఏటవాలుగా బొమ్మలో చూపించినట్లు ఒక గాజు
...దీనిమీద గాజు గ్లాసును బోర్లించాలి. ఇప్పుడు పుస్తకాల
...మాడాలి. ఎంత వరకంటే 'ఇక ఏ మాత్రం ఎత్తు పెరిగినా
...గ్లాసు పడిపోతుంది' అన్నంత వరకు. ఈ విధంగా ఏర్పాటు
...త్వాత
...నీరు
...ండుం
...చాలి.
...లోని
...గాజు
...చాలి.
...డుం
...గాజు



గ్లాసు గంతులు వేస్తూ
...ది. 'ఇదెలాగబ్బా....' అనుకుంటున్నారుకదూ.
... గ్లాసులోని గాలి కొంత వ్యాకోచిస్తుంది. దాంతో గ్లాసు
...స్తుంది. ఇంకేముంది గ్లాసుకు గాజు తలానికి మధ్య ఘర్షణ
...మ్యాకర్షణ బలానికి గ్లాసు కిందకి దిగుతుంది. గ్లాసు
...లంపై పూర్తిగా ఆనగానే గ్లాసు వేడికి మళ్లా అందులోని
...ది. అది కొంచెం పైకి లేవగనే మళ్లీ కిందికి దిగుతుంది.
...సు గంతులేస్తూ పై
...గుతుంది. అప్పుడు
...ది? 'ఇదేం గ్లాసు

### మేజిక్! మేజిక్!!

## ఆత్మ ఎక్కడికెళుతుంది?

**ఓ**రోజు పాదుషా, నసీరుద్దీన్ కబుర్లు చెప్పుకుంటున్నారు. ఈలోగా పాదుషాకు ఓ అనుమానం వచ్చింది. 'ఏమయ్యా నసీరుద్దీన్! నేను చనిపోయాక నా ఆత్మ ఎక్కడికి పోతుందంటా వ్?' అనడిగాడు. స్వర్గానికే అని చెప్తాడని పాదుషాకు ఎంతో ధీమా! 'అయ్యా పాదుషాగారూ...! తమరేమనుకోనంటే ఒక్క మాట. మీ ఆత్మ

తప్పనిసరిగా నరకానికే వెళుతుంది. ఈ సమాధానం నచ్చకపోతే క్షమించాలి' అన్నాడు. దీనికి పాదుషాకు ఒళ్లు మండిపోయింది. కళ్లు ఎర్రబడ్డాయి. కోపంతో ఊగిపోయాడు. ఇదంతా చూసి నసీరుద్దీన్ కాస్త భయపడ్డాడు. 'ఏమయ్యా నసీరుద్దీన్! నీకు ఇదేమన్నా బాగుందా! నువ్వు తినే ఉప్పు నేను ఇచ్చిన జీతంతోనే కదా కొనుక్కునేది? ఆ మాట చెప్పడానికి నీకు నోరెలా వచ్చిందయ్యా?' అనడిగాడు. దానికి నసీరుదీద్దన్ తడుముకోకుండా 'అయ్యా! స్వర్గానికి వెళ్లవలసిన వాళ్లనెందరినో మీరు చంపించేశారు. స్వర్గంలో ఖాళీలేదు. అక్కడ జనాభా పెరిగిపోయింది. అందువలన మీరు నరకానికి వెళ్లాల్సిందే' అన్నాడు తాపీగా.

## కలం స్నేహం

**పేరు:**వి. బాల అంజన్ కుమార్,
**వయసు** : 13 సం॥
**చదువు** :8 వతరగతి
**హాబీలు** :మిమిక్రీ చేయడం, పుస్తకాలు చదవడం.
**పూర్తి చిరునామా** : వి.బాల అంజన్ కుమార్, సన్నాఫ్ వి.మల్లిఖార్జున రావు, మార్కాపురం, 10 వవార్డు, 10-6519(కె), ప్రకాశం.

**పేరు:** సిహెచ్. ఏలియా,
**వయసు** : 14 సం॥
**చదువు** : 9 వతరగతి
**హాబీలు** : టీవీ చూడడం, పెయింటింగ్ వేయడం, క్రికెట్ ఆడడం, కథలు చదవడం, బొమ్మలు వెయ్యడం.
**పూర్తి చిరునామా** : సిహెచ్.ఏలియా, డాటరాఫ్ సిహెచ్. లక్ష్మయ్య, ఇజ్రాయిల్‌పేట, యర్రగొండపాలెం, ప్రకాశం.

## పదాల పదనిసలు

ఒక్క అక్షరం కలపండి

| | |
|---|---|
| ? | ల |
| | ను |
| | స్తం |
| | రం |
| | త |

గతవారం జవాబులు

| | |
|---|---|
| పొ | లం |
| హ | |
| క | |
| బ | |
| జ | |
| స్త | |

# దత్తత - వలస

✻ రుక్మిణి

"ఖబర్దార్... అబద్ధాలాడినావంటే తోలు దీస్త... జల్ది చెప్పు - నకరాల్ చేస్తున్నవు గద... అరె.. రోజురోజు ఈ గోల ఎక్కువైపోతుందాయె! ఏం బద్మాష్... చెప్పు... వరసగ్గా ఎంతమంది పోరీలను అమ్మినవ్! చెప్పవే!" తర్వాత ఎస్సై కడు భీకరమైన బూతులకు తగులుకోవడంతో పోలీసు స్టేషనంతా యమా సీరియస్‌గా మారిపోయింది - ఎస్సైగారు లాఠీతోని టేబిలు మీద దబదబ లయబద్ధంగా బాదాడు.

ఎదురుగ్గా నడివయసు దాటబోతున్నావిడ తొణకలేదు... బెణకలేదు సరిగదా... కనీసం బెదరలేదు. పైగా లాఠీ వంకా.. టేబులు వంకానే కాకుండా యస్సైగారి వంకా చాలా జాలిగా చూసింది. తన బలిష్టమైన కండరాలు తిరిగిన చేతివేళ్ళనోసారి ఫటఫటమని విరుచుకుని, ఆవిలించి చుట్టూ పరికించింది. యస్సై మంటలు మండిపోయాడు!

"ఏందీ... చెప్పు.. ఎంతమందినే.. హవ్వ.. హ(రాంకోర్.. పాతికమంది పదుచు ఆడపోరగాండ్లను గోవా.. దయ్యూ.. డామన్.. ముంబై, బొంబైల అమ్మి పారనూకినవ్.. ఎన్నిగుండెలే నీకు... ఆఁ..

"అది బిజినెస్సు సారూ.. నామీద ఎందుకట్ల అరవబడతరు.. వాళ్ళకు తిండికీ.. బట్టలికీ కటకట అయిపోతావుంటే.. వాళ్ళు నా దగ్గర వచ్చి కాళ్ళ వేళ్ళబడితే.. వాండ్లకో దోవజూపించిన.. ఇపుడు పరాకత్‌గ బతుకుతంద్రు.. దొరసానులోలిగ కాల్మీద కాలేసుకుని సంపాదించుకుంటుంద్రు గద..

"అర్రె.. ఒళ్ళమ్ముకుని సంపాదించి మళ్ళా కాల్మీదకాలన్నావంటే కాలూ... కీలూ.. విరిచిపారనూకుతా.. బద్మాష్ (మళ్ళీ లాఠీ.. టేబిలు.. దబ.. దబ) అని అరిచి ఆయాస పడి.. అసలు ఎవరే వీళ్ళంతా.. వాండ్లని యాడ నుంచి పోగు చేసినవ్!"

"అరె... వాళ్ళంతా మన మహబూబ్‌నగరే.. ఆడతిండి దొరకడం లేదుగద!" ఆ మాటకు యస్సైగారు నోరు బార్లా తెరిచాడు!

* * *

"ఒక్కసారే.. ఒకే ఊర్లో నాలుగు పీనుగులు.. ఒక్కసారే లేవడం.. హారిబుల్!" ఫొటో కెమెరా సంచీ సవరించుకుంటూ మిగిలిన బృందంతో జాలిగా అన్నాడు.

"అవును. అవి మర్డర్స్ కావు.. దొమ్మీలు జరగలేదు.. సివియర్ ఎపిడమిక్స్ అదే.. కలరా వంటి అంటు వ్యాధుల వల్లా చావలేదు - చూద్దాం!"

ఊరు ఊరంతా స్మశానంలా ఉంది. నక్కలూ.. మందే కాస్తాలే తక్కువ. శిధిలమవుతున్న గుడిసెలు.. మొండిగోడలు.. బావురుమంటున్న ఎండిన వీధులు..

ఆ గుడిసెలో ఒక ముసిలాడు.. అవతల గుడిసెలో ఒక ముసల్ది.. ఒక విరిగిన పందిరి పక్కన ఇద్దరు నడికారు దాటిన 'మనుషులు'. అంతా వింతగా వుంది. కొంతమంది ఇంకా చావకున్నా చావడానికి తయారుగా.. ఎముకల మీద తోళ్ళు వేలాడుతున్నా.. లెక్క చేయకుండా లోతుడొక్కల్ని ఎగరేసుకుంటూ.. 'ప్రజలు' హీనస్వరాలతో విషయాల్ని వివరించడానికి ప్రయత్నం చేస్తుంటే.. మండుతున్న ఆకాశంలో రెండు రాబందులు చక్కర్లు కొట్టాయి.

"ఏందిసార్లూ... ఆళ్ళపోరగాండ్లు.. కోడండ్లు.. అంతా పట్నంల పైసలు సంపాదించి జొన్నలు పంపుతమని పోయింద్రు.. పరాయె.. నూకలు పంపుతమన్నరు.. పంపరాయె.. నీళ్ళు లెవ్వాయె.. డొక్కలెండి.. ఎండి ఈ 'ఈరసామి' గాడు రెండ్రోజుల బట్టి ఆకలాకలని అర్సుడాయె.. మా డొక్కల్ల కూడ ఏంలేకపాయె (వాడు లోతు డొక్కని పైకీ.. కిందికీ ఆడించాడు) గంతే.. వాడు సచ్చిపాయె.." మరింక వివరించే ఓపిక లేక వాడు మట్టి గోడకు కూలబడి పోయాడు.

"కచ్చితంగా ఇవి ఆకలి చావులే... హారిబుల్.. ఇంకాచాలా విలేజస్‌లో ఇది మామూలైపోయింది!" విలేకర్లు తమలో తాము గొణుక్కుంటున్నారు.

అది పాలమూరు అని పిలవబడే మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒక ప్రాంతం!

* * *

పెద బంజర గ్రామంలో పన్నెండుమంది ఫట్! కొంతమంది చెట్టుకో.. ఇంటి దూలానికో బారెడు తాడు బిగదీసి నిక్కినీలిగారు.

"అసలు తాళ్ళు దొరక్కుండా చేస్తే పీడాపాయిరి!" ఓ అధికారి చిద్విలాసంగా అన్నాడు.

"అది సరేనయ్యా.. అందులో నలుగురైదుగురు పురుగుల మందు తాగి కక్కుని నిగడదీశారు..!"

"అరె.. పురుగుల్ని కూడా చంపలేని పురుగుమందుల్ని తాగితే - వాడు చచ్చాడంటే అది కచ్చితంగా అబద్ధం.. అంటే అప్పటికే వాడు 'మామూలు మనిషి' లక్షణాలన్నీ కోల్పోయాడని శాస్త్రం చెబుతుంది. సరెగాని.. ఇంతకీ ఎవలు వీళ్ళంతా ఏ బాపతూ..!"

"రైతులయ్యా.. చిన్న... సన్నకారు చితికిపోయిన చింకిరి రైతులు!"

"ఓహో..!" చాలా తేలిగ్గా అధికారి చప్పరించాడు." ఈ మధ్యన మన రైతులు 'మానసిక ఉద్విగ్నత" అనే సంక్షోభానికి గురవుతున్నారు - రియల్లీ.. అసలు రైతులు దేవుళ్ళే - ఈ సంప్రదాయక 'వృత్తి'లో ఇమడలేక.. అటు అద్భుతమైన హైటెక్ విజన్ 2020 జీర్ణంగాక మనిషి 'ఆత్మస్థయిర్యం' కోల్పోయి రజ్జు.. సర్ప.. భ్రాంతి..లకు గురై అట్లా చస్తున్నారు. అసలు వాళ్ళకు సమస్యలే లేవు - ఇంతకీ ఆ ఊరెక్కడ చచ్చిందయ్యా?"

"అన్ని చోట్లా అంతే - కాస్తంత ఎక్కువగా పాలమూర్లో...!"

* * *

"ఆహా.. ఆ సీనెంత బావుందిరా.. గోచీలలో.. మాసిక చీరల్తో.. ఆడా మగా దిసమొలల్తో పసిపిల్లలు.. నెత్తిన చెంబూ తపేళా.. కుండా.. ఓహో.. అసలు దీన్ని డాక్యుమెంటరీ పీకి ఫిల్మోత్సవ్‌కు పంపాలి. అద్సరెగానిర.. రోజుకు ఓ 300 కుటుంబాల దాకా పట్న ప్రవేశం చేస్తున్నాయి గదా.. ఎక్కడి వాళ్ళురా వీళ్ళంతా..."?

రావు అడిగిన ప్రశ్నకి టకీమని 'మహబూబ్‌నగర్' జిల్లా - జిల్లా జనాభా 36 లక్షలైతే 12 లక్షల దాకా వలస పట్టారు - అద్సరె.. అసలు ఆ జిల్లాను మన చంద్రబాబు గారు దత్తత కూడా తీసుకున్నారు. అక్కడేమో నానా గత్తరగా వుంది!" రాంబాబు కడు విచారంగా అన్నాడు.

"మరైతే అది వేగంగా అభివృద్ధి చెందాల.. కానీ మరేంట్రా ఇలా జరుగుతుందీ!" రావు నోరెళ్ళబెట్టాడు.

"అదే చిత్రం.. ఇటు దత్తత.. అటేమో వలసలు మంచివీ.. అమెరికాకు ఉపాధికి అందరూ వలసలు పోతే.. అబ్బో.. కోట్లు.. కోట్లు.. కంపూటర్‌నీ లొటికెలేశారు"

"ఆగరా... ఏందీ... వలసలా.. వలసవాదం.. బాబుగారు కరక్టుగానే చెప్పార్రా అదేమంచిది.. దత్తత తీసుకున్న జిల్లా మొత్తం జనం పట్నాలకు వలసపోవాలి. జిల్లా ఖాళీ అయిపోతే మన రాష్ట్రం వలస రాష్ట్రమైపోతుంది..

"మరి దత్తత.. అభివృద్ధి... వాటి సంగతో"?

"బాబుగార్ని ఎట్లాగూ ప్రపంచబ్యాంకు దత్తత తీసుకుందిగా. రేపోమాపో తాను రాజకీయాల్నుండి బయటపడినాక ఏదో ఒక దేశానికి ఆయనగారు 'వలస' పోవక తప్పదాయె. అంతే!"

◆

# కుక్కపేరు సుబ్బరామయ్యా!

*లక్ష్మి

ఎక్కడో గదిలో స్విచ్ వేస్తే వరండాలో వున్న లైటు వెలగడం మనందరికీ తెలిసిందే! అది కరెంటు ధర్మం. ఏమిటీ విడ్డూరమని ఆశ్చర్యపోతే అమాయకులమవుతాం. లైటు వెలగాలనుకున్నప్పుడు – ఆ యొక్క బల్బు స్విచ్‌కి అంటిపెట్టుకుని వుండాలనే రూలేమీ లేదు. అంతమాత్రాన – ఎక్కడో నొక్కితే ఎక్కడో వెలగడంగానీ, ఆరిపోవడంగానీ–కేవలం ఒక్క కరెంటుకి మాత్రమే సంబంధించిన గొడవని తీర్మానం చేయడం తొందరపాటే అవుతుంది! సంసారాల్లో కూడా ఈ సూత్రాన్ని ఎంచక్కా అన్వయించుకోవచ్చు. తల్లి చంటి వెధవ చెవి మెలిపెట్టినప్పుడు వాడు కెవ్వుమంటాడు. వాడు కెవ్వుమనగానే పేపరు చదువుతున్న తండ్రిగారు ఉలికి పడతారు. తన తరఫు నుంచి తప్పేదో జరిగి పోయిందని తెలుసుకుంటాడు. ఆనక విలవిల్లాడిపోతారు!

అంతేగాని కోపం నామీదుంటే వాడి చెవెందుకు మెలిపెట్టేవని అడగరు. అడుగుతే ఎల్లాంటి దిక్కుమాలిన సమాధానం వినవలసి వస్తుందోనని భయం. రాత్రి తాను పేకాటలో పోగొట్టుకున్న డబ్బు తాలూకు తీగ కదుల్తుందేమోనన్న బెంగ. అంచేత తనకేమీ పట్టనట్టు పేపర్ని అటూ ఇటూ తిప్పుతూ కూచుంటారు. న్యాయానికి – ఎవరిమీద కోపమొస్తే వారి చెవి మెలేయడం రూలు. ఎవరు తప్పు చేస్తే వారిని రెండిచ్చుకోడం ధర్మం. తల్లికి చంటి వెధవ మీద కోపం రాదు గనక రాదు. వాడు ఎన్ని అల్లరి పనులు చేస్తున్నా – చూస్తూ ముచ్చట పడుతుందే గాని వాడి చెవి మీద చెయ్యి వెయ్యదు. అయినా వాడి చెవిని మెలిపెట్టిందంటే తాత్పర్యం ఏమిటి? తప్పు చేసిన భర్త చెవిని తాకలేదు గనక – చంటి వెధవ చెవిని భర్త చెవిగా భావించిందని చెప్పుకోవాలి. కొన్ని సంసారాలింతే. భర్తమీద ఒళ్లు మండి పోతుంటే – పిల్లల వీపులు పగిలిపోతుంటాయి! వాళ్ల చెంపలు ఛెళ్లు ఛెళ్లు మంటుంటాయి!

కట్టుకున్న మనిషి మీద కోపం వచ్చినప్పుడు కన్న వాళ్లని ఉతకడం, తిట్టడం ఆడవాళ్ల ప్రత్యేకత అంటారు. గోడలకి తమ గోడు చెప్పుకోడం, గొణుక్కోడం ఆడవాళ్లకి అలంకారమని చెబుతుంటారు. ఏం చేస్తారు మరి? మగమారాజుని చెయ్యెత్తి కొట్టేందుగ్గానీ గట్టిగా తిట్టేందుగ్గానీ రూలు అంగీకరించదు గనక – ఆడవారు గొణుగుడు వ్యాధికే గురవుతున్నారని అనుభవజ్ఞులు అంటున్నారు. అంచేత ఏ భామామణి గొణుక్కున్నా, గోడల్తో తమ గోడు చెప్పుకున్నా, కన్నబిడ్డల్ని కొట్టుకున్నా తప్పుగా భావించకూడదు. పైగా అది వారి సహజ గుణమని సరిపెట్టుకోవాలి. కానీ చెట్టంత మగాడు – కండలు పెంచుకుని కూడా గొణుగుడు రోగానికి గురైనప్పుడు మాత్రం బాధపడాలి. అయ్యోపాపమని జాలి పడాలి!

కాఫీలో పంచదార చాలకపోతే మరికొంచెం వడ్డించమని అడగాలి. ఆర్డరు వేయాలి. ఆ పవర్సు అతనికి అనాదిగా వుంటూనే వున్నాయి. కానీ తన పవర్సు ఉపయోగించడు. కాఫీ కప్పు విసిరేస్తాడు. ఇల్లంతా ఖరాబవుతుంది. ఎందుకీ అల్లరి మహానుభావా అని అడిగితే – ముక్కుపుటాలెగరేస్తాడు. అంతే తప్ప పంచదార చాలలేదని చచ్చినా చెప్పడు. మనసులో మాటకి ముసుగు కప్పడం మగలక్షణం కాదని శాస్త్రం చెబుతున్నా డోంట్‌కేరంటాడు. ఏ విషయమైనా అట్నుంచి నరుక్కొచ్చి అలిసిపోతాడే గాని సూటిగా చెప్పడు. అన్నం, కూరలు అన్ని వేళలా వేడివేడిగా వుండవు. అది సహజం. వేడిగా లేవని స్పష్టంగా చెప్పొచ్చు. నోరుండి మాటాడటం తెలిసి కూడా చెప్పడు. అంచేత కంచాన్ని విష్ణుచక్రమల్లె విసిరేస్తాడు!

కోపం మితిమీరిపోతే ఒంటిమీద చొక్కా చింపుకుంటాడు. పుస్తకాలను పరపరా చించేస్తాడు. పర్సు వీధిలోకి విసిరేస్తాడు. కుర్చీలను, మంచాలనూ కాలితో తన్ని కాలును పచ్చడి చేసుకుంటాడు. సొంతకాలు పచ్చడైన కారణంగా కుంటుకుంటో నడుస్తాడేగాని–తాను చేసిన తిక్క పనులకు కించిత్తయినా సిగ్గుపడడు. కాలికి కట్టేమిటని ఫ్రెండెవరైనా పరామర్శిస్తే బాత్‌రూంలో జారి కత్తిపీట మీద పడ్డానని అతనికి కతలు చెబుతాడు. బాత్‌రూంలో కత్తిపీట ఎందుకు వుంటుందో ఫ్రెండు అడగడు. అడిగితే మా యింటో కత్తిపీటల్ని బాత్‌రూంలోనే దాచుకుంటామని చెబుతాడు. ఇంట్లో ప్రత్యేకించి ఒక కుక్క పిల్లని పెంచుకుంటాడు. దానికి సుబ్బరామయ్య అని మావగారి పేరు పెడతాడు. అర్ధాంగిమీద కోపమొస్తే – సుబ్బరామయ్య పేరుని వాడుకుంటూ కుక్కని బండబూతులు తిడతాడు. నా మీద కోపమొస్తే నన్ను తిట్టాలి గానీ మా నాన్నని ఎందుకు తిడతావని భార్య కోపంతో అడిగితే – నేను తిట్టింది కుక్కని అని తెలివిగా సమాధానం చెప్పి సంబరపడతాడు! ఈ పనులన్నీ తన అద్భుతమైన మేధస్సుకు తార్కాణాలని మురిసిపోతాడు. మీరు తిట్టింది కుక్కనే. బాగానే వుంది. నేను కూడా ఏ కుక్కకో, పిల్లికో మీ అమ్మానాన్నల పేరు తగిలించి సూటీపోటి మాటలంటే మీకెలా ఉంటుందో ఆలోచించండి అంటుందామె. ఆయన ఏ మాత్రం వివేచన ఉన్న మనిషైనా సిగ్గుతో తలవంచుకోక తప్పదు గదా! ◆



# నాటి కర్కోటకగిరే నేటి కోటగిరి

✻ నరసింహులు

బహుశా ప్రతి పల్లెటూరుకు సంబంధించిన వివరాలు చరిత్ర పుటల్లో కనిపించకపోవచ్చు, ప్రత్యక్ష ప్రమాణమునే విశ్వసించే ఈనాటి చరిత్ర పరిశోధకులు నమ్మకనూ పోవచ్చు. అయినప్పటికీ వ్యవహారములో ఉన్న పేర్లు, ఆ ప్రాంత ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను బట్టి కొన్నింటిని విశ్వసించక తప్పదు. అటువంటి కోవలోకి చెందిందే పాండురంగని మహత్యముచే వెలసిన కర్కోటగిరి. తదనంతరం అది కోటగిరిగా ప్రాచుర్యం పొందింది.

నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్‌లోని మండల కేంద్రమైన కోటగిరిని అలనాడు కర్కోటకగిరి అని పిలిచేవారని అక్కడి ప్రజల విశ్వాసం. మాయా



దౌత్యంతో మోసపోయిన నల మహారాజు రాజ్యభ్రష్టుడై భార్య దమయంతితో కలిసి ఇక్కడి అడువుల్లోనే సంచరించినట్లు ప్రజల విశ్వాసం. భార్య దమయంతితో కలిసి ఇక్కడికి వచ్చిన నలుడు ఒకరోజు తనకున్న ఏకైక వస్త్రాన్ని ఆరవేయగా పక్షులు వచ్చి దానిని తీసుకెళ్లాయని, దీంతో నలుడు భార్యయొక్క వస్త్రంలోనే సగం కట్టుకోవలసి వచ్చింది. ఇటువంటి కష్ట సమయంలో భార్య దమయంతిని కష్టపెట్టుటకు ఇష్టం లేని నలుడు ఆమెను పుట్టింటికి వెళ్లాల్సిందిగా కోరాడు. దమయంతి దీనికి నిరాకరించి మీరెక్కడ ఉంటే నేను అక్కడనే ఉంటానని చెప్పి భర్తతోనే ఉండిపోయింది. తాను కన్పించకుండా వెళితేనైనా దమయంతి పుట్టింటికి వెళుతుందని భావించిన నలుడు, ఒకరాత్రి తాను కట్టుకున్న భాగము వరకు చీరను చించుకొని ఆమెను ఒంటరిగా వదలి సరోవరనదీ పరీవాహక ప్రాంతానికి చేరుకున్నాడు. తెల్లవారి నిద్రనుంచి లేచిన దమయంతి భర్త కన్పించకపోవడంతో ఆయన వెతకడం ప్రారంభించింది. అర్ధ శరీరాన్ని కూడా కప్పివుంచలేని వస్త్రంతో బయట తిరగలేక పగటి సమయంలో సరోవర ప్రాంత దేవి ఆలయంలో ఉంటూ రాత్రి సమయంలో వెతకడం మొదలుపెట్టింది. దమయంతి నివసించిన నదీ పరీవాహక ప్రాంతంలో పుట్టిన ఊట చెరువు దమయంతీ తటాకంగా, నలుడు నివసించిన ప్రాంత చెరువు నల చెరుగా ప్రసిద్ధిగాంచాయి. కాలక్రమేణా నల చెరువు నల్ల చెరువుగా, దమయంతి తటాకం దామర చెరువుగా మారి ఉండవచ్చునని ఈ ప్రాంత ప్రజల విశ్వాసం. దమయంతి ఈ ప్రాంతంలో నివసించింది అనడానికి ప్రత్యక్ష నిదర్శనంగా దమయంతి తలదాచుకున్న సరోవరస్థ దేవి ఆలయం మాయగుడిగా ప్రసిద్ధిగాంచి దామెర చెరువులో ఇప్పటికీ ఉంది. ఈ రెండు చెరువులకు మధ్యదూరం సుమారు ఆరుమైళ్ళ వరకు ఉండడం వలన నలదమయంతులు కలవలేకపోయారని ఈ ప్రాంత ప్రజల విశ్వాసం. నలుడి కోసం వెదికి విసిగివేసారిన దమయంతి అవసాన దశలో పుట్టింటికి వెళ్లిపోయినట్లు మహాభారత ఇతిహాసం ద్వారా తెలుస్తుంది. ఈ క్రమంలోనే అక్కడి నుండి వెళుతున్న నలుడు దావానలంలో చిక్కుకొన్న కర్కోటకమను సర్పమును తనకు తెలిసిన అగ్ని స్తంభన విద్యతో కాపాడాడు. దీనికి ప్రత్యుపకారం చేస్తానన్న సర్పం నలుడిని ఒకటి నుండి పది వరకు అంకెలు లెక్కించమని కోరింది. నలుడు అంకెలు లెక్కిస్తూ దశ అనగానే సంస్కృత భాషలో దశ అనగా కాటువేయుట అని అర్థమని చెప్పి నలున్ని కాటువేసింది. దీంతో నలుడు వికృత రూపమును పొందాడు. అప్పుడు సర్పము 'మహారాజా! నీకు చేయు ప్రత్యుపకారం ఇదే అన్నది. 'నీ నిజరూపముతో ఈ ప్రాంతంలో తిరుగుట ప్రమాదకరం అందుకే ఈ రూపం ప్రసాదించితిని' అని సెలవిచ్చింది. నన్ను తలచుకున్నప్పుడు తిరిగి మామూలు రూపం వస్తుందని ఉపదేశించి, నరసింహస్వామిగుట్ట సమీపంలో ఉన్న పుట్టలోకి వెళ్లిపోయింది. ఈ గుట్టే నేడు నర్సిగుట్టగా పిలవబడుతోంది. దీని సమీపంలో నేటికీ పెద్ద పుట్ట ఉండడం విశేషం. కర్కోటకం ఈ గుట్టను అంటిపెట్టుకొని నివసించుట వలన ఈ ప్రాంతానికి కర్కోటగిరి అని పేరు వచ్చిందని ఈ ప్రాంత వాసుల విశ్వాసం. ఈ కర్కోటగిరిని సులువుగా పిలిచేందుకు వీలుగా ఇక్కడి ప్రజలు కోటగిరిగా మార్చుకున్నారని ప్రచారం. తామరపువ్వులు ఎక్కువగా ఉండుట వలన దామెర చెరువుగా, నలచెర్వులోని నీరు ఎల్లప్పుడు నల్లగా ఉండడం వలన నల్ల చెరువని, గ్రామం చుట్టూ కోటలాంటి నిర్మాణము ఉండుట వలన కోటగిరిగా పేరుగాంచినట్లు మరో ప్రచారం. సాధారణంగా ఈ ప్రాంత చెరువులో నీళ్ళు ఎల్లప్పుడు నల్లగా ఉంటూ తామెర పువ్వులతో నిండి ఉంటాయి. అన్ని చెర్వులకు లేని పేర్లు ఈ చెరువులకే ఉండడం, కోట కూడా ఈ చెరువులకు సమీపంలోనే ఉండడం వల్ల ఈ ప్రాంతానికి కోటగిరి అని పేరు వచ్చినట్లు కొందరు చెబుతున్నారు.

సాధించిన ట్రోఫీలతో..

**శశికిరణ్ టైటిళ్లు**

ఆసియా వ్యక్తిగత టైటిల్ (దోహా - 2003)
ఖింగ్‌డావో ఓపెన్ టైటిల్ (చైనా - 2002)
ఛత్తీస్‌ఘర్ గ్రాండ్‌మాస్టర్ టోర్నమెంట్ (రాయిపూర్ - 2002)
కామన్వెల్త్ టైటిల్ (సంగ్లీ - 2000, బికనీర్ - 2002)
హాస్టింగ్స్ ఈవెంట్ (ఇంగ్లండ్ - 2001)
పెంటా మీడియా గ్రాండ్‌మాస్టర్ టోర్నమెంట్ (చెన్నయ్ - 2000)
ఆసియా జూనియర్ (వియత్నాం - 1999)
జాతీయ 'ఎ' టైటిల్ (నాగపూర్ - 1999, 2002, ముంబయి - 2003)


తల్లిదండ్రులతో...

# ఆనంద్ వారసుడు శశి!

**అతను ప్రయోగాలు చేయడంలో వెనకాడడు !**
**ఓటమిపట్ల భయపడడు !!**
**భారత చెస్ రంగంలో రెండోస్థానం అతనిదే !!!**
**అతని పేరే కృష్ణన్ శశికిరణ్ !!!!**

విశ్వనాథన్ ఆనంద్ తర్వాత భారత చెస్‌కు పెద్దదిక్కు శశికిరణ్. ఆనంద్ తర్వాత భారత చెస్ సామ్రాజ్యాన్ని 22 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఏలుతున్నాడు. 2664 ఎలో రేటింగ్ కలిగిన శశి ప్రపంచంలో 32వ ర్యాంకు కలిగి ఉన్నాడు. 2002వ సంవత్సరం అతనికి తీపి గుర్తుగా మిగిలిపోతుంది. టైటిళ్ల మీద టైటిళ్లు సాధించిన శశి హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచకప్‌లో ఆనంద్‌నే కంగు తినిపించాడు. 2003వ సంవత్సరంలో అతను అడుగు పెడుతూనే సంచలనం సృష్టించాడు. మార్చి 2, 2003న దోహా, ఖతార్ లలో జరిగిన అతను ఆసియా చెస్ టోర్నమెంట్‌లో వ్యక్తిగత టైటిల్ కైవసం చేసుకున్నాడు. 1998లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలిచిన డార్మెన్ సద్వాకసోవ్ (కజకిస్తాన్)ను చివరిరౌండ్‌లో ఓడించడం ద్వారా అతను ఈ టైటిల్ సాధించాడు. శశి ఆ టోర్నీలో కనబర్చిన ప్రతిభ పట్ల అతని తండ్రి కృష్ణన్ అమితానందం వ్యక్తం చేశాడు. శశికిరణ్‌తో కృష్ణన్ తండ్రిగానే కాక స్నేహితుడిగా, ఫిలాసఫర్‌గా, గైడ్‌గా వ్యవహరిస్తాడు. "సద్వాకసోవ్‌పై శశి ఆట ముచ్చటగొలిపింది. అతను తెలివిగా వ్యవహరించినందునే విజయం సాధించాడు. ఆటను తనవైపుకు తిప్పుకోవడంలో మంచి సమయస్ఫూర్తి ప్రదర్శించాడు" అని కృష్ణన్ పేర్కొన్నాడు. ఇటీవల ముంబయిలో జరిగిన నేషనల్ 'ఎ' చెస్ ఛాంపియన్‌షిప్‌లో శశికిరణ్‌కు ఎదురులేకుండా పోయింది. అతను జాతీయ టైటిల్‌ను మూడోసారి హస్తగతం చేసుకున్నాడు. అదికూడా 20 రౌండ్లలో 16 పాయింట్లు సాధించడం విశేషం. అతను తన అధిక రేటింగ్‌ను కాపాడుకోవాలంటే విజయం మాత్రమే కాదు ఎక్కువ పాయింట్లు సాధించడం కూడా ముఖ్యమే. దాన్ని అతను తనదైన స్టయిల్లో కాపాడుకున్నాడు. అయినా సుబ్రజిత్ సాహా చేతిలో ఓటమితో అతను కొన్ని పాయింట్లు కోల్పోయాడు. రెండో స్థానం కోసం హరికృష్ణ, ద్వివేందు బారువా, అభిజిత్ కుంటే హోరాహోరీ పోరాడారు. శశి డ్రా చేసుకోగలిగే చాలా మ్యాచ్‌లలో పోరాడి విజయం సాధించాడు. అతను ఓటమికి భయపడకుండా డ్రా మ్యాచ్‌లను కూడా కొనసాగించేందుకు చేసిన ధైర్యం మెచ్చుకోదగింది. అతనికి పోరాట పటిమను తండ్రి చిన్నప్పుడే నూరిపోశాడు. "పోరాటాన్ని కొనసాగించు. ప్రతి గేమ్



నుండి నేర్చుకోవడానికి ప్రయత్నించు. ఫలితాలు దానికవే వస్తాయి" అని తండ్రి ఎప్పుడూ చెప్తూ ఉండేవాడు. అయితే ఆటను తెగే వరకూ లాగడంతో శశి కొన్ని గేమ్‌లలో ఓటమి కూడా చవిచూశాడు. అయినా బెదరలేదు. ఆ ఓటమితో మరింత కసి పెంచుకొని తదుపరి గేమ్‌లో దెబ్బతిన్న పులిలా విజృంభించాడు. తొలి ప్రపంచ ఛాంపియన్ విల్‌హెల్మ్ స్టీనిట్జ్ ఆటపైనే దృష్టి నిలిపేవాడు, ప్రత్యర్థి ఎవరనేది పట్టించుకునేవాడే కాదు. శశి కూడా అదే ఫార్ములా అనుసరించాడు. చెస్ బోర్డుపై తనముందు ప్రపంచ ఉత్తమ ఆటగాడు కూర్చున్నా, అన్ సీడెడ్ ఆటగాడు కూర్చున్నా ఒకే విధంగా స్పందించేవాడు. చిన్నప్పటి నుండే తనకంటే ఎక్కువ రేటింగ్ గల ఆటగాళ్లతో పోటీ పడడం అతనికి సరదా. ఆ సరదానే అతని ఆటను అభివృద్ధి పర్చింది. చెస్‌ను సరదాగా ఆడిన కృష్ణన్ తన కుమారునికి శాస్త్రీయ ఆటను నేర్పడం అభినందనీయం. అతను రష్యన్ పద్ధతిని అనుసరించాడు.

శశి నేర్చుకున్న ఆటతీరు యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం. శశికి చెసే సర్వస్వమని అతని తండ్రి చెప్పాడు. చెస్ టాప్‌లెవెల్‌లో ఫిట్‌నెస్ ముఖ్యపాత్ర వహిస్తుంది. చెస్‌లో రాణించాలంటే గంటల తరబడి ఏకాగ్రతను కోల్పోకూడదనే విషయాన్ని యువకులు గుర్తించాలి. శశి ప్రతిరోజూ జిమ్‌లో 90 నిమిషాలపాటు ఏకాగ్రతపై ప్రత్యేక కసరత్తు చేస్తాడు. "2650 ఎలో రేటింగ్‌కు చేరుకోవడం సంతోషం కలిగిస్తోంది. నేను నేర్చుకోవడంపైనే ఎక్కువ దృష్టి పెడ్తున్నాను. దీన్ని ఇలాగే కొనసాగిస్తాను. కష్టపడితే అభివృద్ధి సాధించవచ్చు. నా తక్షణ లక్ష్యం 2700 ఎలోపాయింట్లకు చేరుకోవడమే" శశి 2650 ఎలోపాయింట్లకు చేరుకున్న తర్వాత వెలిబుచ్చిన అభిప్రాయమిది. హైదరాబాద్ ప్రపంచకప్‌లో తనను ఓడించిన శశిని ఆనంద్ అభినందించాడు. 'శశికిరణ్ భయమెరుగని ఆటగాడు' అని ప్రపంచ ఛాంపియన్ షిప్ మాజీ ఫైనలిస్ట్ నిజెల్ షార్ట్ అభినందించాడు.

మంచి భవిష్యత్తు గల అతికొద్ది మంది భారత ఆటగాళ్లలో శశికిరణ్ ఒకడు. అయితే అతను ఇంకా అనుభవం సాధించాల్సి ఉంది. ప్రత్యర్థులను చూసి భయపడకుండా ఎదురు దాడి చేసే అలవాటు వల్లే అతనికి బంగారు భవిష్యత్తు ఉందని చెప్పవచ్చు. "నాకు బంగారు భవిష్యత్తు ఉందని అందరూ చెప్తూ ఉంటే సంతోషం కలుగుతోంది" అని శశి ఆనందంగా అంటున్నాడు. కొత్త మెళకువలు నేర్చుకోవడం, సరిగ్గా అంచనా వేయడం, ప్రత్యర్థిపై అదునుచూసి దాడిచేయడం వంటి వాటిలో పూర్తి సామర్థ్యాన్ని కనబర్చగలిగినప్పుడు అతన్ని ఓడించడం ఎవరి తరమూ కాదు. అప్పుడు 2700 రేటింగ్ సాధించడం అతనికి పెద్ద లెక్కకాదు. అతనికి అప్పుడు ఆకాశమే హద్దు. ◆

# పెట్టుబడి

* పుప్పాల కృష్ణమూర్తి

టౌన్‌లో మా 'అనురాగ్' స్వచ్ఛంద సంస్థకు చాలా పేరుంది. పదేళ్ళ కింద నేను, మరో ఆరుగురు మిత్రులం కలిసి ఏర్పాటు చేశాం. అందరం కాలేజీలో వామపక్ష విద్యార్థి ఉద్యమాల్లో తిరిగిన వాళ్ళమే. ఆ స్ఫూర్తిని పోగొట్టుకోకుండా ఓ సంస్థను స్థాపించి స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం కోసం సాయపడుతుండే వాళ్ళం ఉద్యోగాలు చేసుకుంటూనే. ప్రధానంగా విద్య, ఆరోగ్యం పట్ల కేంద్రీకరించి పని చేస్తుండే వాళ్ళం. ఈ పదేళ్ళలో ఐదుసార్లు అందరు స్పెషలిస్టులను పిలిపించి మెడికల్ క్యాంపులు ఫ్రీగా కండక్ట్ చేశాం. అలాగే టౌన్‌లోని బాల కార్మికుల కోసం ఓ పాఠశాల పెట్టి ప్రభుత్వ సాయంతో నడుపుతున్నాం. వీటితో పాటు సాహిత్య కార్యక్రమాలు, వామపక్ష మేధావులతో సమకాలీన సమస్యల మీద సెమినార్లు పెట్టి ప్రజలకు విజ్ఞానాన్ని అందిస్తూ, వాళ్ళలో చైతన్యం నింపే ప్రయత్నం చేస్తుండే వాళ్ళం. ఇప్పుడు మా సంస్థల్లో టీచర్లే కాక కొంతమంది ఎన్జీవోలు, చాలా మంది యువకులూ చేరారు. స్థానిక ప్రజా సమస్యల మీద అధికారులకు అనేక విజ్ఞాపనలూ ఇచ్చాం. టౌన్‌లో మంచినీటి కొరత ఏర్పడినప్పుడు కలెక్టర్‌ని కలిసి కృష్ణానది నుండి పైపులైను కోసం పదిహేను లక్షలు మంజూరి చేయించడంతో పట్టణ ప్రజల మనస్సులో స్థిరపడిపోయాం. మా సంస్థకు నేను సెక్రటరీని.

ఓ సెకండ్ సాటర్‌డే రోజు మా వసంతను, పిల్లల్ని తీసుకుని మా బావమరిది రమ్మంటే 'సూర్యాపేట'కు వెళ్ళాను. చాలా కాలానికి వెళ్ళడం, నేను ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండడంతో అతిథి మర్యాదలు ఘనంగా చేశాడు. ఆ రెండు రోజులు వాళ్ళ సొంత తాడిచెట్టు 'కల్లు' పోయించాడు. తనివి తీరా తాగాను చాలా కాలానికి. ఆ రాత్రి అందరం డాబా మీద కూర్చుని నాటుకోడి కూర, కొర్రమట్ట చేప వేపుడు కడుపారా తిన్నాం. తర్వాత ఓపినన్ని రసాల మామిడి పండ్లను తింటూ పంటల గురించి మాట్లాడుకోసాగాం. అప్పుడే మా మధ్య బోరుబండి ప్రస్తావన వచ్చింది.

"రాంబాబు తన వాటా అమ్ముతానంటుండు బావా. తను పొక్లేయిన్ కొందామనుకుంటున్నాడట. జన్మభూమిలో అన్నీ పొక్లేయిన్‌లతో చేయించే పనులే గదా. మనోహర్‌కు ఈ అయిదేళ్ళలో ఒక బండి మిగిలిందట. సుమారు ఇరవై లక్షలు. కొన్ని పనులు చేయించకుండానే బిల్లులెత్తుతారు. ఇంకొన్ని కాలువల్లో మట్టి తోడే పనులు. అప్పటికే నీళ్ళుంటాయి. ఏదో తీసినట్టు కాస్త 'అటు... ఇటు...' మిషను కదులుతుందంతే. నాయకులకీ, అధికార్లకి పర్సంటేజిలిస్తే.. బస్. వాడి సంగతి మనకెందుకులే గానీ, అసలు సంగతి చెబుతా విను. రాంబాబు వాటా అయిదు లక్షలు, నాది అయిదు లక్షలు. మరో ఆరు లక్షలు బండి మీద లోనుంది. నెలకింతని కట్టి తీర్చుకోవచ్చునుకో. నువ్వు రాంబాబు వాటా తీసుకున్నావంటే మనిద్దరం కల్సి బండి నడుపుకోవచ్చు. పోయినేడాది యాభైవేలు పంచిచ్చాను. నీకయితే లక్ష ఎక్కడికీపోవు. నీకు తీరికున్నప్పుడే బండి వెంట వద్దువు. ఎప్పుడూ నేనుండి చూసుకుంటాగా" అన్నాడు భరోసా ఇస్తూ.

నేను ఆలోచనలో పడ్డాను. ఈ ఉద్యోగం వచ్చిన పన్నెండేళ్ళలో చీటీలు కట్టి ఓ ఐదు లక్షలు మాత్రం దాయగలిగాను. ఎటువంటి దురలవాట్లూ. నాకు లేకపోవడం, మా ఆవిడ దుబారా మనిషి కాకపోవడం వలన, ఇంటికాణ్ణుంచి అన్నయ్య వాళ్ళు నా రెండెకరాల పొలం చేస్తూ బియ్యం పంపడం చేత ఆ మాత్రం మిగుల్చుకోగలిగాను. లేకుంటే ఈ కాలంలో డబ్బు దాయడం ఎంత కష్టం? నేను ఆలోచిస్తుండగా "తీసుకుందామండీ. మీకు వేరే పనేముంది చెప్పండి? బడికి వెళ్ళి వచ్చినప్పటి నుండి ఖాళీయేగా. మీ ఫ్రెండ్ భాస్కరరెడ్డినే చూడండి. ఎల్.ఐ.సి. మీద లక్షలు సంపాదించి కారులో తిరుగుతుండు. ఆ శ్రీనివాసు వడ్ల బిజినెస్ చేస్తూ ఏటా లక్ష వెనకేస్తున్నాడు. పేపర్ ఏజంట్‌గా చేస్తూ, చీటీలు నడుపుతున్న బిందుబాబునే చూడండి. వీళ్ళందరూ మీతో పాటు ఉద్యోగాలు చేసే వాళ్ళే కదా" అందుకుంది మా ఆవిడ.

"అలా అంటావేం? నేను మొదట్నించీ బిజినెస్‌కు దూరంగా ఉందామనుకున్నాను. వ్యాపారమంటేనే ఒకరిని మోసం చేయడమో లేదా మరొకరి శ్రమను దోచుకోవడమో చేయాలి. నాకది ఇష్టం ఉండదు. నేను కమ్యూనిస్టుగా బతకాలనుకుంటున్నానని నీకు తెలుసు గదా. నాకు కొన్ని ఆశయాలున్నాయి" అన్నాను చిరుకోపంగా.

"ఏం ఆశయాలండీ! ఎవరేం వ్యాపారాలు ఘానుకోలేదు. పార్టీలో ఏ పదవీ లేని మీరు వ్యాపారం

చేయకూడదనుకోవడమే విడ్డూరంగా వుంది" అంది.

"నువ్వు కేవలం ఒక్కవైపు నుంచి మాత్రమే ఆలోచిస్తున్నావు. ఇప్పటికీ ఎంతోమంది కమ్యూనిస్టులు సంపాదించుకునే అవకాశం ఉండి కూడా వాటిని వదిలేసి ప్రజల కోసం పార్టీలోకొచ్చి పన్జేస్తున్నారు. ఆస్తులన్నీ ప్రజలకిచ్చేసి, అతి నిరాడంబరంగా బతుకుతూ, ఉద్యమాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్న నాయకులూ, కార్యకర్తలు.... అనేకమంది ఉన్నారు". అని కొద్ది క్షణాలాగాను. "అనురాగ్ సంస్థకు నేను కార్యదర్శిని. వ్యాపారంలో అడుగు పెడితే సంస్థ మనుగడ దెబ్బతింటుంది" అన్నాను నిష్కర్షగా.

"ఊరుకు చేసిన మేలు, శవానికి చేసిన సింగారం ఒకటేనని, మొన్న గ్రామ పంచాయతి ఎన్నికలప్పుడే చూడండి. ప్రజల కోసం సాయుధ పోరాటం చేసి, మూడుసార్లు జైలుకెళ్ళిన మల్లారెడ్డినే ఓడించారు. డబ్బు గురించి తప్ప, ప్రజల గురించి ఏనాడూ ఆలోచించని రిటైర్డ్ ఎం.ఆర్.ఓ.ని గెలిపించారు. మీరింత తపన పడుతున్నారా ప్రజల కోసం? మీరు నిలబడి చూడండి. కనీసం వార్డు మెంబరుగా కూడా గెలవరు" అంది సవాలుగా తన బి.ఏ. పరిజ్ఞానంతో.

"పదవులాశించి, గుర్తింపు కోసం కాదు మేము చేసేది. ప్రజల్ని చైతన్యం చేయాలనుకుంటున్నాం మా శక్తి మేరకు. వాళ్ళు నిజం తెలుసుకున్న రోజు మేమెవరమూ అవసరం లేదు. వాళ్ళ మార్గాన్ని వాళ్ళే నిర్దేశించుకుంటారు" అన్నాను.

"నిజమే బావా నువ్వు చెప్పింది. కాని నీలాంటి వాళ్ళు చాలా తక్కువయ్యారీనాడు. వసంత అనేది కూడా ఆలోచించు. మన నిజాయితీని చూసి నీ కొడుక్కి రేపు ఇంజనీరింగ్‌లో ఫ్రీ సీటివ్వరు గదా. నీ బిడ్డకు ఎం.బి.బి.ఎస్. వస్తే డబ్బులేందే చదవులేదు గదా. ఇప్పుడే ఇలా వున్నాయి రోజులు. ముందు ముందు ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవేమోననిపిస్తోంది. నీ పిల్లలు పైకి రావాలంటే ఎంతో కొంత డబ్బు వుంటేనే గదా.." అన్నాడు మెత్తగా నన్ను వంచే ప్రయత్నం చేస్తూ.

"నిజమేననుకో, నువ్వు చెప్పేదాంట్లో నిజమున్నా, నాకు వ్యాపారమంటేనే అదేదో చేయకూడదని పననిపిస్తోంది" అన్నాను మనసులో మాట చెబుతూ.

"నువ్వసలు చేయనవసరం లేదు బావా. నేనున్నాగా చూసుకోడానికి. కేవలం వాటా తీసుకుంటే చాలు" అన్నాడు ధైర్యం చెబుతున్నట్లు.

"నా మాట విని కాదనకండి. ఆ బ్యాంక్‌లో ఇచ్చే ఇంట్రెస్టెంత? ఫోర్‌పర్సంటేగా. అదే రిగ్గుమీద పెడితే ట్వంటీపైగా వస్తది. ఎవరో కొత్తవాడైతే ఆలోచించాలి గాని మా అన్నయ్యేగా" అంది ఛాన్స్‌పోతే రాదన్నట్లుగా.

"ఏమో వసంతా. నాకైతే పూర్తిగా ఇష్టం లేదు. ఆపై నీ ఇష్టం" అన్నాను లేస్తూ.

"ఈయనింతే అంటాడ్లే అన్నయ్యా. డబ్బంటే ఎవరికి చేదు. ఎల్లుండే వచ్చి తీసుకపో" అంది.

"అలాగే రా! ఇదిగో బావగారూ. మీరేం సందేహపడకండి. వర్క్ రాలేదనుకోండి. వడ్డీ లాసొతాం. ఇప్పుడమ్మినా పద్దెనిమిది లక్షలకు తక్కువ పోదు. మన అదృష్టం బావుంటే నాలుగేళ్ళలో మరోటి కొనుక్కోవచ్చు. కాస్త చుట్టూ వున్న ఆఫీసుల్లో మన రిగ్గు గురించి చెప్పు. ఫ్రెండ్సుతో కూడా చెప్పించు. ఆరున్నర దయా కదా మనది. ఫీటు ముప్పై ఐదు చొప్పున వేస్తున్నాం. మనకు తెలిసిన వాళ్ళయితే నాల్రూపాయలు తక్కువ తీసుకుందాం. ఇంక కేసింగ్ పైపుల రేటు కంపెనీని బట్టి ఉంటది. సుధాకరయితే నూటముప్పైదాకా వేస్తున్నాం. ఉద్యోగంతో ఏమొస్తది బావా, పొట్టకు బట్టకు సరిపోద్దంతే. సంపాదించినా, పోగొట్టుకున్నా వ్యాపారమే" అన్నాడు భుజం మీద చెయ్యేస్తూ.

"మీ బావగారికి ఉద్యోగుల్లో మస్తు గుర్తింపుందన్నయ్యా. అటెండర్ నుండి ఆఫీసర్ దాకా అంతా తెల్సు. వ్యాపారస్తుల తోటి, రాజకీయ నాయకులతోటి కూడా పరిచయాలున్నాయి. చెబుతాడ్లే మీకోసమేనా..? మాకు మాత్రం లాభాల్లో సగం వాటా రాదా?" అంది ఆనందపడిపోతూ లక్షలొచ్చి పడుతున్న ఆనందం అప్పుడే కన్పిస్తోంది ముఖంలో.

"అదేరా..! మనమెంత ఎక్కువ బిజినెస్ చేయగలిగితే అంత లాభం" అన్నాడు.

తర్వాత మా టాపిక్ బంధువర్గం మీదికి మళ్ళింది. ఈ మధ్య డబ్బు సంపాదించిన వాళ్ళను తెలివిగల వాళ్ళు అనుకున్నాం. చితికిపోయిన వాళ్ళ మీద జాలిపడ్డాం. ఆ రాత్రి వసంత డబ్బు గురించి, అది చేసే అద్భుతాల గురించి నాకు క్లాసు చెప్పింది. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించి, నేనూ ఒప్పుకోక తప్పలేదు.

మరుసటి రోజు మేం ఇంటికి రాగానే, బ్యాంకులో నుంచి డబ్బు డ్రా చేసి, తెల్లారి వచ్చిన మా అరవింద్‌కిచ్చేశాను. ఇద్దరం కాగితాలు రాసుకున్నాం.

నేను స్కూలుకెళుతున్నప్పుడల్లా మా ఆవిడ గుర్తు చేయసాగింది రిగ్గు గురించి. 'ఐదు లక్షల పెట్టుబడి పెట్టాం. ఎవరూ పిలవకుంటే బండిని ఏం చేసుకుంటాం. వర్కర్లకయితే జీతాలు ఇవ్వక తప్పదుగదా' అంటుండేది. స్కూలు


## రూ.420/- ల ఇంగ్లీష్ కోర్సు పూర్తిగా ఉచితం!*

**కోర్సుకి ఉపయోగపడే మరో 5 పుస్తకాలు కూడా ఉచితం!**

**మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్**

| డివిజన్-1 | డివిజన్-2 | డివిజన్-3 | |
|---|---|---|---|
| రూ.110/- | రూ.140/- | రూ.170/- | రూ.420/- |

**డివిజన్-1** ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.110/-

**డివిజన్-2** తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభంగా చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.140/-

**డివిజన్-3** ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచినీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

**5 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ**
(5 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. ఇంగ్లీష్ డిక్షనరీ (ఆంగ్లపదం - తెలుగుఉచ్ఛారణ - తెలుగు అర్థం)
2. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
4. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

**ఈ కోర్స్ ఫ్రీగా పొందటం ఎలా?**

1. ఇది ప్రచార పథకంలో భాగంగా ఫ్రీ గా ఇస్తున్న కోర్స్, ఈ కోర్స్ 25,000 మందికి మాత్రమే ఫ్రీ!... కాబట్టి, ముఖ్యమైన విషయం మీరు కూపన్‌ని వెంటనే పంపాలి. 2. మీ పేరు, చిరునామా స్పష్టంగా రాయాలి. ఈ ప్రకటనలో ఉన్న కూపన్‌నే పంపాలి. జిరాక్సులు అంగీకరించబడవు. 3. దీని తర్వాత రాబోయే కొత్త కోర్సులు కూడా మీకు పంపిస్తాము. ఇవి మీకు తప్పక ఉపయోగపడతాయనేది మా నమ్మకం. 4. కూపన్‌లోని నిబంధనలు వర్తిస్తాయి. 5. ఈ స్కీమ్‌లో యాజమాన్య నిర్ణయమే ఫైనల్.

**ఈ కూపన్ పూరించి వెంటనే పొందండి.**

**STUDENTS' ENGLISH INSTITUTE** 2494

New No.203, Ground Floor, Habibullah Road, T.Nagar, Chennai -17.

*నాకు ప్రస్తుతం రూ.420/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, మరియు కోర్స్‌కు ఉపయోగపడే 5 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం పోస్ట్, ప్యాకింగ్ మరియు అడ్వర్టైజింగ్ ఖర్చులు నిమిత్తం నాకు రూ.100/- కి మాత్రమే వి.పి.పి ద్వారా పంపండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి తీసుకుంటాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి)

Name: ..........................................

Address: ..........................................

..........................................

.......................... Pincode

కెలుతున్నప్పుడూ, క్లాసులోనూ రిగ్గు గురించే ఆలోచన 'ఎవరిని కలవాలి. ఎక్కడ ఆర్డర్స్ వున్నాయి. ఆఫీసుల్లో నయితే ఎవరెవర్ని మేనేజ్ చేయాలి.' పాఠాలు నిమిషాల్లో దొలపసాగాను. గతంలో వెనుకబడిన పిల్లల కోసం, నష్టాలు వదిలాక ప్రత్యేకంగా క్లాసులు తీసుకుంటుండేవాడిని. ఇప్పుడు బడి ఎగ్గొట్టి, ఆఫీసర్లని, రైతుల్ని కలవడానికి వెళ్ళసాగాను. కొంతమంది అదోలా చూశారు 'నువ్వుకూడానా...?' అన్నట్లు. అయినా నేను పట్టించుకోదలచుకోలేదు. 'పెట్టుబడి వెనక్కొచ్చేయాలి. లాభాలు మిగలాలి' అదే నా లక్ష్యం. అదృష్టం కొద్దీ వర్షాలు ఆలస్యంగా కురవడంతో మాకు ఆర్డర్స్ బాగానే రాసాగాయి. పాత చేతక్‌ను తీసేసి, కొత్త స్ప్లెండర్ తీసుకున్నాను. సెల్‌ఫోన్ కూడా తీసుకుని ఎప్పటికప్పుడు రిగ్గు వెంటున్న బావమరిదితో, మిత్రులతో కాంటాక్ట్ చేయసాగాను.. వర్కర్లు సతాయిస్తున్నారు బావా. డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల మొన్న రెండు టైర్లు డేమేజయ్యాయి. చెప్పకుండా ఇద్దరు ఇంటికివెళ్ళిపోయారు. జీతాలు పెంచమంటున్నారు' అని కలిసినప్పుడల్లా చెబుతుండే వాడు అరవింద్. గతంలో నాకు వర్కర్లన్నా, లేబరన్నా జాలి, గౌరవం ఉండేది. వాళ్ళను వృద్ధిలోకి తేవాలనే తపన ఉండేది. మా వాడు చెప్పిన సంగతులు విన్నాక, నేను ప్రత్యక్షంగా వాళ్ళను చూశాక 'వీళ్లంత దొంగలు, సోమరిపోతులు మరొకరు లేరు' అనే నిర్ణయానికొచ్చాను. దగ్గరి మిత్రులు కొంతమంది" బండి సూర్యాపేటలో, నీవిక్కడ. ఎన్నిబోర్లు వేస్తున్నారో, నీ పార్టనర్ చెప్పిందాన్నే నువ్వు నమ్మాలి గదా. నీ మనిషంటూ ఒకడుండాలి బండి వెంట. వ్యాపారంలో స్వంత తమ్ముడ్ని కూడా నమ్మకూడదు తెల్సా?' అని హెచ్చరించసాగారు. మనిషిని పెడితే వాడికి రెండువేలివ్వాలి. అందుకే వీలైనంతగా స్కూలు ఎగ్గొడుతూ మా హెచ్.ఎం.ను మేనేజ్ చేసుకోసాగాను. మా వాడు చెప్పే మాటల్ని నమ్మడం చాలా వరకు తగ్గించాను.

ఓ నాడు ఉదయమే మా సంస్థ అధ్యక్షుడు ప్రసాద్ వచ్చి, "ఈ మధ్య మనం ఏ కార్యక్రమమూ తీసుకోక చాలా రోజులైందిరా. రోటరీ క్లబ్ వాళ్ళు కూడా సహకరిస్తామంటున్నారు. ఒక బ్లడ్‌క్యాంప్ ఎరేంజ్ చేద్దాం" అన్నాడు.

"నా కస్సలు వీలు కాదురా.. కావాలంటే ఎంతోకొంత డొనేషన్ మాత్రం ఇవ్వగలను" అన్నాను.

"నువ్వు కార్యదర్శివైయుండి, ఇలా మధ్యలో వదిలేయడం ఏం బావోలేదురా. మనం ప్రజల కోసం ఎన్నో చేద్దామనుకున్నాం" అన్నాడు కాస్త బాధగా.

"ఎవరు ప్రజలంటే? మన గురించి ఏనాడూ ఆలోచించని వాళ్ళ గురించి మనమెందుకురా పట్టించుకోడం? వాళ్ళు నీతిమంతులు, త్యాగధనులు అనే భ్రమలుండేవి గతంలో నాకు. ఇప్పుడలాంటివేం లేవు. సమయం దొరక్కకాని, అవకాశమొస్తే పేదవాడు కూడా పక్కవాడ్ని దారుణంగా దోపిడీ చేస్తాడు. మన తెలివిని, సమయాన్ని నైతిక విలువల్ని ప్రజల కోసం పణంగా పెట్టి పనిచేస్తుంటే కలిగే ప్రతిఫలమెంత ? మనల్నో వింతమనుషుల్లా చూస్తున్నారు"... ఆవేశంగా అని కొద్దిసేపాగాను. అవకాశమున్నప్పుడే మనం సంపాదించుకోవాలిరా. లేకుంటే తీరిగ్గా బాధపడాల్సొస్తుంది. ప్రస్తుతం నేను రిగ్గుకొని, వ్యాపారం చేస్తున్నాను. నాకీ స్వచ్ఛంద సంస్థలతో కుదరదురా. మీరు చేయండి" తెగేసినట్లు చెప్పాను.

పోరాటం మధ్యలో తుపాకిని వదిలేసి వెళ్ళిపోయిన సహచరుని చూసినట్లు చూశాడు. గాఢంగా ఓ నిట్టూర్పు వదిలేసి వెళ్ళిపోయాడు. అప్పట్నుంచి సంస్థమీటింగులకి అసలే వెళ్ళలేదు. పాతఫ్రెండ్స్ దూరమయ్యారు. నా వ్యాపారంలో కొత్తకొత్త ఫ్రెండ్సు, వాళ్ళతో కొత్త అలవాట్లూ పరిచయమయ్యాయి.

ఆ ఏడు ఆగస్టు అయిపోవచ్చినా సరైన వర్షం కురవలేదు. జూన్‌లో వేయాల్సిన నాట్లు వర్షాల్లేక నార్లు పోయక రైతులు ఉసూరుమంటూ మొగులు వైపు చూస్తూ, దిగులు పడసాగారు. రైతులు అప్పులు తెచ్చి పొక్లేన్‌లతో బావులు తీయించసాగారు. ఎక్కువమంది బోర్లు వేయించసాగారు. మా రిగ్గు వర్కర్లకు నిద్రపోయే టైము కూడా దొరకనంత బిజీ అయిపోయారు నెల్రోజులు. మాది ఆరున్నర దయాబోరు. నూటయాభై నుంచి రెండు వందల ఫీట్లు దాకా బోర్లు వేయించసాగారు. ఫీటుకు ముప్పై రూపాయలు. ఒక్కబోరు వేస్తే పది నుండి పదిహేను వేల దాకా వస్తుండేవి. రెండు పంటలు పండించాల్సిన రైతులు ఆ ఏడు ఒక్క పంటతోనే సరిపెట్టుకున్నారు. మాకు మాత్రం చెరి లక్ష రూపాయలు మిగిలాయి. ఊహించని లాభాలు రావడంతో ఆ ఏడు అందరం ఒక వ్యాన్ తీసుకుని తిరుపతి వెళ్ళి గుండ్లు కొట్టించుకుని వచ్చాము. నా బండికి బిజినెస్ తెచ్చిపెట్టిన మిత్రులకు ఆ రాత్రి పార్టీ ఇచ్చాను. "నీకు ఇంకో పాతికవేలు రావాలి నా అంచనా ప్రకారం. నువ్వు చూడ్డం లేదు గదా. మీ వాడు నొక్కేసి ఉంటాడు" అన్నాడు లారీలను కూడా అమ్మిపెట్టే బ్రోకరు బసవయ్య. అతని మాటలు నిజమే అనిపించింది. ముందు ముందు నా స్వంతంగా రిగ్గుకొనాలనుకున్నాను. ఆ ఏడువచ్చిన లాభాల్ని ఫైనాన్స్‌వడ్డీకి తిప్పసాగాను.

టౌన్‌లో నా హోదా పెరిగింది. గతంలో కంటే ఎక్కువ మంది నన్ను గౌరవిస్తున్నారు. ఇప్పుడు డబ్బున్న వాళ్ళే వస్తున్నారు. గతంలో వున్న గాంధీ, మార్క్స్ ఫొటోలను తీసేసి, బిల్‌గేట్స్, చంద్రబాబు ఫొటోలు తగిలించాను.

మళ్లీ వ్యవసాయ సీజన్ మొదలైంది. చిన్న ఉద్యోగులే కాక రైతులు కూడా ఫైనాన్స్‌ను తీసుకోసాగారు. జూన్‌లో వర్షాలు కురవలేదు. పల్లెటూళ్ళలో వరుణదేవుడి కరుణ కోసం గాడిదలకు, కప్పలకు పెళ్ళిళ్ళు చేయసాగారు ప్రజలు. పట్టణాల్లో కొంతమంది యజ్ఞాలు చేయసాగారు.

"దేవుడా! ఈ ఏడు అస్సలు వర్షాలు కురవొద్దు. గత సంవత్సరం కంటే రిగ్గు మీద ఎక్కువ లాభం రావాలి. మళ్లీ నీ కొండకొచ్చి గుండు కొట్టించుకుంటాను" అని ప్రతిరోజూ నాఇష్టదైవం శ్రీనివాసుడ్ని వేడుకోసాగాను.

డబ్బు మనిషిలోని విలువల్ని ఎంతగా దిగజార్చుతుందోగదా! మనిషి రక్తాన్ని రుచిమరిగిన పెద్ద పులిలా డబ్బు రుచి మరిగిన వ్యక్తి మానవతా విలువల్ని కోల్పోతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ◆

## స్వీకారం

**మెతుకు** (కవితా సంకలనం)

రచన : కాట్రగడ్డ దయానంద్;
వెల : 40/- ప్రతులకు : కాట్రగడ్డ దయానంద్, తూర్పు బజార్, అమ్మనబ్రోలు, ప్రకాశం జిల్లా.

**ఇంటర్వ్యూలో మీదే విజయం**

రచన : హిప్నో కమలాకర్
వెల : 40/-; ప్రతులకు : హిమకర్ పబ్లికేషన్స్, 79-2-3, ప్రశాంతి ఎస్టేట్, తిలక్ రోడ్, రాజమండ్రి.

**శ్రీకృష్ణదేవరాయులు**

రచన : డాక్టర్ బండ్లమూడి సుబ్బారావు
వెల : 50/-; ప్రతులకు : ప్రొఫెసర్ ఎన్.జి.రంగా ఫౌండేషన్, 401, కావ్యడీలక్స్ అపార్ట్‌మెంట్స్, మధురానగర్, హైదరాబాద్-38

వెంటనే తిరిగొచ్చింది.. రెహానా మొహంపై నీళ్లు చల్లారు.. షర్మిలా బేగం భిక్ష కోసం వచ్చిన స్వామీజీని వెళ్లిపొమ్మని చెప్పింది.. మళ్లీ జై అనబోతున్న అతన్ని వద్దంటూ.. చేతులెత్తి నమస్కరించిందామె.. ఇదంతా ఏమిటో అర్థంకాని స్వామీజీ.. వెనుదిరిగాడు.. ఈలోపే మిగిలిన ఫ్లాట్లలోని వాళ్లంతా చేరారు. షర్మిలా బేగం చాలా కంగారుగా వుంది.. రెహానాకు స్పృహ అయితే వచ్చిందిగానీ.. ఇంకా పూర్తిగా తేరుకోలేదు..

''ఏమిటీ మీ అమ్మాయి.. అలా పడిపోయింది..?.. అప్పుడప్పుడు ఇలా ఏమైనా జరుగుతుందా..? ఇదే మొదలా..? ఫిట్స్ ఏమైనా వున్నాయా..?" ప్రశ్నల వర్షం కురిపించింది పరిమళ..

"నువ్వు కాస్త ఆగు పరిమళా.. ముందు అమ్మాయిని తేరుకోనీ.. డాక్టర్‌ను పిలుచుకొని వస్తా.. అంటూ పరంధామయ్యగారు వెళ్లి డాక్టర్‌తో సహా తిరిగి వచ్చారు..

డాక్టర్ ఆమెను పరీక్షించారు. "ఏం లేదు.. అమ్మాయి షాక్ అయినట్లుంది.. అంతే.. కొంచెంసేపాగితే తేరుకుంటుంది.. ఇలా అందరూ గుమిగూడకండి.. ఆమెను కొంచెం రిలాక్స్ కానివ్వండి.. రెస్టు తీసుకుంటే సరిపోతుంది.." అని డాక్టర్ వెళ్లిపోయారు.

"ఇలా ఎందుకు జరిగిందో.. ఆమెకేమైనా జబ్బేమో.. అనుకున్నాం.. ఏమీ లేదంటున్నారు డాక్టరు.." (ఇలా అనుకుంటూ.. అక్కడి వారంతా నిష్క్రమించారు..)

'ఏమైనా అవసరమైతే పిలవండి..' అని షర్మిలా బేగంకు చెబుతూ.. తమ ఫ్లాట్‌కి దారితీశారు పరిమళ, పరంధామయ్య.

* * *

తర్వాత రోజు పరంధామయ్య రెహానా వాళ్లింటికి వెళ్లి పరామర్శించారు.

రెహానా తండ్రి ఆ ఉదయమే గుజరాత్ నుండి వచ్చారు.. వారు ఆ ఫ్లాట్‌లోకి వచ్చి రెండు వారాలే అయింది.. వాళ్లు ఇక్కడకు ఎందుకు వచ్చారో?.. ఏమిటో?.. ఎవరికీ తెలియదు..

"ఏమిటీ అమ్మాయికి.. పాపం అలా.. నాకు రాత్రంతా నిద్రపట్టలేదు.. చాలా బాధ అనిపించింది.." అన్న పరంధామయ్య మాటలు ఆ దంపతులకు కొంత ఊరటను ఇచ్చాయి..

"బాధపడి ఏం చేస్తాం భయ్యా.. అంతా మా దురదృష్టం.." కన్నీళ్లపర్యంతమైంది షర్మిలాబేగం..

"అదేంటమ్మా.. అలా బాధపడమాక.. కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా వుండాలి.." అన్నారు పరంధామయ్య.

''పరంధామయ్య మంచితనానికి కదిలిపోయిన రెహానా తండ్రి హుస్సేన్‌కు అసలు వాస్తవం ఆయనతో చెప్పడం ప్రారంభించారు..

xxx xxx xxx

''హుస్సేన్ గుజరాత్‌లో ఓ వజ్రాల వ్యాపారి.. ముస్లిం కుటుంబాల్లో బాగా ధనవంతులని చెప్పుకోవచ్చు.. ఆయనకు చక్కటి సహృదయురాలైన భార్య షర్మిలాబేగం మరింత భాగ్యాన్నిచ్చింది.. వజ్రాల్లాంటి ఇద్దరు కుమార్తెలు.. వారి పేర్లు రెహానా, రేష్మా. వారంటే హుస్సేన్, షర్మిలా దంపతులకు ప్రాణం. ఎన్ని పర్దాలు.. ఘోషాలు అడ్డువచ్చినా.. ఆడపిల్లలిద్దర్నీ బాగా చదివించాలన్నది వారి అభిరుచి. అందుకనుగుణంగానే వారిని స్కూల్లో చదివిస్తున్నారు. పెద్దమ్మాయి రెహానా ముట్టుకుంటే మాసిపోతుందా అన్నట్లు పాలరాతి శిల్పంలా వుంటుంది. పదవతరగతి ఫస్టు క్లాసులో పాసవడంతో కూతురు అడగకుండానే కాలేజీలో చేర్పించాడు హుస్సేన్.. ఇంటర్ తర్వాత రెహానా చురుకుదనం.. తెలివితేటలు చూసి డిగ్రీలో చేర్పించాడు.. రెహానా కాలేజీకి బురఖా వేసుకునే వెళ్లేది.. ఒకరోజు అనుకోకుండా రామనాథం అనే యువకుడు ఆమె చేయపట్టుకొని దురుసుగా ప్రవర్తించబోయాడు.. తోటి స్నేహితుల సాయంతో అతన్ని ఎదుర్కొని ఇంటికి చేరింది రెహానా.. అది మొదలు అతను రోజూ ఆమెను వెంబడించటం దినచర్యగా పెట్టుకున్నాడు.. రెహానా ఎవరో ఒకరు తోడుంటేనే బయటకు వెళుతోంది. దీంతో.. అతని పన్నాగాలు విఫలమవుతూ వచ్చాయి.. ఎలాగైనా ఆమెను అనుభవించాలన్న దుగ్ధ పెంచుకున్నాడు అతడు. అగ్నికి ఆజ్యం పోసినట్లు పాలకుల హిందూ మతోన్మాదం అతని దుష్ట ఆలోచనకు ఊతమిచ్చింది. ఒకరోజు గుజరాత్‌లో ఘర్షణలు జరిగి ఉద్రిక్తంగా ఉంది. ఆరోజు రెహానా ఇంట్లోనే ఉండిపోయింది.. మధ్యాహ్నం ఒంటిగంటకు తలుపుకొట్టిన చప్పుడు విన్పించింది. అంతే టీవీ చూస్తున్న వారంతా ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.. భయం..భయంగానే హుస్సేన్ తలుపు తీశాడు.. అంతే కాషాయ వస్త్రాలు ధరించిన ఆరుగురు యువకులు.. ఉన్మాదంతో రెచ్చిపోతున్నారు వారు.. వారు లోపలికి రావటమే.. మారణాయుధాలతో బెదిరించారు.. హుస్సేన్‌ను, షర్మిలాబేగాన్ని, రేష్మాను ఒక గదిలో పెట్టి గడియపెట్టారు.. రెహానాను ఒంటరిని చేశారు.. ఒక యువకుడిని లోపల వుంచి.. మిగిలిన ఐదుగురు యువకులు బయటకు వెళ్లి తలుపు గడియపెట్టారు.. ఎవర్నీ రానీయకుండా కాపలాకాస్తూ అటూ ఇటూ తిరుగుతున్నారు..

లోపల వున్న ఆ యువకుడే రామనాథం.. రెహానా తల్లిదండ్రులు కిటికీలో నుంచి ఎంత ప్రాధేయపడినా.. అతను వినే స్థితిలో లేడు.. అప్పటికీ రెహానా తననేమీ చేయొద్దంటూ.. అతనికి చేతులెత్తి వేడుకుంటోంది.. ఉన్మాదంలో వున్న ఆ కాషాయ యువకుని పాషాణ హృదయం కరగలేదు.. అంతే ఆమె జీవితం ముక్కలైంది.. ఆ యువకుడు తలుపుకొట్టడంతో బయటివారు తీశారు.. అంతా వెళ్తూ.. 'జై బజరంగ భళీ.. జై అఖండ భారత్..' అంటూ వెళ్లిపోయారు..

ఈ ఘటనతో ఆ కుటుంబం ఎంతో తల్లడిల్లిపోయింది.. ఏమైనా ఈ విషయం ఎవరికీ తెలియకూడదనుకుంది.. బంధువర్గానికి తెలిస్తే అటువంటి దారుణానికి గురైనవారిని అక్కున చేర్చుకోరు సరికదా.. ఆమెను అంతమొందిస్తారు.. ఈ దారుణం జరగకూడదనే హుస్సేన్ తన కుటుంబంతో సహా వేరే చోటికి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.. బంధువులకు చెప్పకుండా అక్కడే వుండవచ్చుకానీ.. ఈ సంఘటన తిరిగి తన బిడ్డను కుంగదీస్తుందని.. అటువంటి నిర్ణయం తీసుకున్నారు ఆ దంపతులు.. ఒకరోజు వారి బంధువర్గానికి విందు ఏర్పాటు చేసి.. వ్యాపారాన్ని ఇక్కడే కొనసాగిస్తాను కానీ... ఈ మారణహోమంలో తన ఇద్దరు పిల్లలతో వుండదలుచుకోలేదని.. తన కుటుంబంతో ఆంధ్రప్రదేశ్ వెళుతున్నానని చెప్పాడు హుస్సేన్.. బంధువులు కూడా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బాధతోనే సమ్మతించారు.. అంతే ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్‌కు చేరుకుంది హుస్సేన్ కుటుంబం.. అప్పటి నుండి రెహానా కాషాయ వస్త్రాలను చూస్తే చాలు భయంతో బిగుసుకుపోయి స్పృహ తప్పిపోతోంది.. వజ్రాల వ్యాపారాన్ని గుజరాత్‌లోనే కొనసాగిస్తూ హుస్సేన్ పదిహేను రోజులకొకసారి హైదరాబాద్ వచ్చి భార్యా, పిల్లల్ని చూసుకొని వెళుతున్నాడు.."

* * *

ఆ కుటుంబ వ్యథాభరిత గాథ వినగానే పరంధామయ్య కళ్లు చెమ్మగిల్లాయి.. పంచె చెంగుతో కళ్లు తుడుచుకుంటూ.. ఉన్మాదం ఎంత ప్రమాదమో చూశారా.. ఏ మతమైనా.. ఉన్మాదం మాత్రం ప్రమాదం.. మనమంతా మానవులం.. మనమిలా ఉండి పోదాం అంటూ చేయి చాపి షేక్ హ్యాండ్ ఇచ్చాడు పరంధామయ్య.. దీంతో హుస్సేన్‌కు కొండంత ధైర్యం వచ్చినట్లయింది.. వెంటనే పరంధామయ్యను కౌగిలించుకున్నాడు.. ఆయన కళ్ల వెంట ఆనందబాష్పాలు రాలుతూనే వున్నాయి..

''నీకేం భయం లేదు హుస్సేన్.. మేమున్నాం.. నీ కుటుంబాన్ని మేం చూసుకుంటూ వుంటాం.. నీవేమీ ఆందోళన పడకు.. నీ వ్యాపారం చేసుకో.. నువ్వేమీ అధైర్యపడకు.. షర్మిలాను నా సొంత చెల్లెల్లా చూసుకుంటా.." అని పరంధామయ్య అన్నాడు.

"అబ్బ మీ మనస్సు ఎంత మంచిది భయ్యా.." షర్మిలా చేయెత్తి సలాం చేసింది..

"తిరిగి నమస్కరిస్తూ.. ఈ మతాలు.. వైషమ్యాలు మానవసృష్టే. వీటికి మనమెంత ప్రాధాన్యత ఇస్తే అంత ప్రమాదం ముంచుకొస్తుంది.. ఎన్ని చూడ్డం లేదు.. తెల్లారి లేస్తే.. అందుకే మనమంతా మానవత్వంతో వుందాం.. మతంతో కాదు.. మనం మనుషులుగా మిగులుదాం.." అన్న పరంధామయ్య మాటలతో హుస్సేన్ మరోసారి ఆయన్ని కౌగిలించుకోకుండా ఉండలేకపోయాడు.. ఆ ఇంట ఆనంద సుమాలు వెల్లివిరిశాయి..

చూశారా.. మతాల కన్నా గొప్పది మానవత్వం.. మనమంతా మనుషులమే.. అందుకనే మానవత్వం పరిమళించాలని కోరుకుందాం..

***(గుజరాత్‌లో మతోన్మాదం పెచ్చరిల్లుతున్న సందర్భంలో... స్వార్థపర శక్తులు తమ స్వప్రయోజనాలు నెరవేర్చుకోడానికి దానిని ఏవిధంగా ఉపయోగించుకున్నదీ.. దానివల్ల ఓ ముస్లిం కుటుంబానికి జరిగిన ఘోర అన్యాయం.. ఈ కథలోని సారాంశం.. ఇది యదార్థగాథ.. పేర్లు మార్చడమైనది..)***

◆

# మార్పు 'రావాలి'

* కొండబాబు

ఒకప్పుడు..

"మాపటేళకల్లా వచ్చేయి.. ఆలస్యం చేయవూక.. పెందరాళే భోంచేసి పడుకుందాం."

మొన్నామధ్య వరకు...

"ఈవెనింగ్ త్వరగా వచ్చెయి. త్వరగా భోంచేసి పడుకుందాం"

నిన్న..

"ఈవెనింగ్ త్వరగా వచ్చేయ్.. డిన్నర్ కూడా ఎర్లీగా పూర్తి చేసి పడుకుందాం.

నేడు.. కొందరు:

"ఈవెనింగ్ ఎర్లీగా వచ్చేయ్.. డిన్నర్ కూడా ఎర్లీగా ఫినిష్ చేసి బెడ్డెక్కుదాం.

మరికొందరు : కమ్ ఎర్లీ మ్యాన్.. డిన్నర్ కూడా ఎర్లీగా ఫినిష్ చేసి... గోటూ స్లీప్..."

- తెలుగునాట కొన్ని నగరాలు, పట్టణాల్లో, కొన్ని పెద్ద గ్రామాల్లోనూ వినిపించిన, వినిపిస్తున్న మాటలివి.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తొలిగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో వాడుక తెలుగును మించి ఆంగ్ల భాషా వ్యాప్తి క్రమేణా పెరుగుతున్న తీరు ఇది.

ఏ మాత్రం చదువుకోని వారు, పల్లెల్లోని వారు సైతం ఈ మధ్య 'తప్పనిసరిగా' అనే తెలుగు పదానికి బదులు 'కంపల్సరీ'గా అనే ఆంగ్ల పదాన్ని వాడుతుండటం విశేషం.

ఇదంతా ఒక ఎత్తయితే... ప్రభుత్వ కార్యకలాపాలు, సభల్లోనూ, శాసనసభలో సైతం తెలుగు మాటల మధ్యనే కచ్చితంగా ఇంగ్లీషు వాక్యాలను దొర్లించడం తరచూ జరుగుతోంది. ప్రభుత్వ పత్రాల్లోని, ప్రకటనల్లోని భాష సంగతి చెప్పనవసరం లేదు. అది తెలుగే. కాని అర్థం కాదు. అదీ పరిస్థితి. ఇక దుకాణాలు, పరిశ్రమల బోర్డుల సంగతి సరేసరి. టీవీ కార్యక్రమాల పేర్లు ఇంగ్లీషులోనే. యాంకర్లు మాట్లాడేదీ తెలుగు మిక్స్ చేసిన ఇంగ్లీష్. ఈ మాట్లాడే వారందరికీ తెలుగంటే అభిమానం లేదనో, ఇంగ్లీషంటే అపారమైన అభిమానమనో అనుకుంటే పొరపాటే. ప్రపంచీకరణ ప్రభావంతో 'ఇంగ్లీషు గ్లామరైజ్' కావడమే ప్రధాన కారణం.

ఏం? ఈ భాష వాడితే తప్పేమిటి అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. తప్పేం లేదు. కానీ మన భాషను నిలుపుకోవాలనేది చెప్పాల్సిన సమాధానం. మాతృభాషను నిలుపుకోవాల్సిన అవసరమేమిటో గతవారమే చెప్పుకున్నాం.

మాతృభాష మనిషిలో స్పృహను కలిగిస్తుంది. పెంచుతుంది. విశాలం చేస్తుంది. అవగాహనను, జ్ఞానాన్ని పెంచుతుంది. నాగరిక వాహికగా ఆయా సమాజాలను ముందుకు తీసుకుపోతుంది. అంతేకాదు. ఆంగ్లభాష ఆధిపత్యం పెరిగితే భాషాపరంగా కూడా తెలుగు మాత్రమే తెలిసిన వాడిపై సాంస్కృతికంగా, ఆర్థికంగా దాడి జరుగుతుంది. అందుకే అప్రమత్తత అవసరం. ఇటీవల మాతృభాష పట్ల పెరిగిన చైతన్యాన్ని ఈ రీత్యానే మనం చూడాలి. ఏ భాషా ప్రాంతంలో ఆ భాషను విస్తారంగా వినియోగించడం, బోర్డుల్లాంటివి ఆ భాషలోనే రాయడం, అధికారిక లావాదేవీలు ఆ భాషలోనే నడపడం వల్లనే భాష మనగలుగుతుంది' మనదైన సొంత నాగరికత, వారసత్వం పరిఢవిల్లుతాయి. ఇటీవల తమిళులు లోక్‌సభలో చేసిన విజ్ఞప్తిని ఈ విధంగానే చూడాలి తప్ప వేరే భాషపై వ్యతిరేకంగా చూడకూడదు.

మన రాష్ట్రంలో కూడా ఈ మధ్య మాతృభాష దినోత్సవాన్ని కొన్ని సంఘాలు నిర్వహించడాన్ని కూడా అంత వరకే చూడాలి.

అధికార భాషా సంఘం చేస్తున్న కొన్ని ప్రయత్నాలను మెచ్చవచ్చుగానీ, మరికొన్ని ప్రయత్నాలు ఆ విధంగా లేవు. అసలు వారి కార్యకలాపాలు, చేపట్టిన చర్యలు అంత ప్రాధాన్యంగా అమలు జరక్కపోవడం విచారకరం.

ఆ మధ్య ఈ సంఘం అధ్యక్షుల వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు "ముందర మీ అధికారుల కార్యకలాపాలు, వాటి పత్రాల విషయంలో తెలుగు అమలు జరిగేలా చూడండ"ని ఒక విలేకరన్నారు. దానికాయన 'అధికారులంతా తెలుగులోనే రాస్తున్నారు కదా! ఇదుగో చూడండి' అని ఒక పత్రం చూపించారు. "ఈ సమావేశమునకు మీరెల్లరూ రావలయును" అని ఉందందులో. ఈ భాష ఎవరికి అర్థమవుతుంది? ఈ 'రావలయును' ఏమిటండీ అంటే, 'రావలెను'గా మార్చండయ్యా'' అన్నారాయన అధికారులతో. 'రావలెను' అనే చిన్న పలుకుబడి సైతం వాడుక తెలుగు కాదు. అది 'రావాలి' అని మారిన రోజునే 'అధికార తెలుగు' అందరికీ అర్థమవుతుంది. మాతృభాష అమలు సాధ్యమవుతుంది. ◆

## పాఠక స్పందన

### హృదయాన్ని రంజింప చేసిన పలుకుబడి

మార్చి 9 సంచికలో పలుకుబడి శీర్షికన ప్రచురించిన మాతృభాష భాషాభిమానాన్ని భాషాసాంగత్యాన్ని, తెలియజేసి హృదయాన్ని రంజిప చేసే విధంగా ఉండడం మాకెంతో ఆనందాన్ని కలిగించింది. మాతృభాషను మరచి, పరభాషా సంస్కృతిని అలవరుచుకునే ప్రతి ఒక్క భారతీయునికి కనువిప్పు కలుగజేసే విధంగా ఉంది. ఇంత మంచి శీర్షికను అందించిన ప్రజాశక్తికి నా అభినందనలు

**- మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా**

### హేట్సాఫ్ టు ద్రావిడ్

మార్చి 9 సంచికలో ప్రచురించిన క్రీడారంగం వ్యాసంలో ద్రావిడ్ గురించి చాలా చక్కగా వివరించారు. చాలా సంవత్సరాల నుంచి క్రికెట్ ప్రపంచంలో ప్రజ్వరిల్లుతున్నా నేటికీ ప్రచారానికి దూరంగా వున్న ద్రావిడ్ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదు. అలాగే కళాసాహితి శీర్షిక కూడా చాలా బాగుంది. ముత్యాలరావు సృష్టించిన అద్భుతమైన కళా ఖండాలు చాలా బాగున్నాయి. ఇంత ప్రతిభ దాగివున్న ముత్యాలరావు మరింత పైకి ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను.

**- అరుణ, హైదరాబాద్**

### అభినందన

మార్చి 2 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'ఒత్తిడిని ఎదుర్కొనేదెలా?' అనే వ్యాసం చాలా బాగుంది. ప్రతీ ఒక్కరూ దైనందిక జీవితంలో ఏదో రకమైన ఒత్తిళ్ళకు గురై మానసికమైన వేదనకు గురైపోతున్న వారే. సమస్యల్ని మనంతట మనమే పరిష్కరించుకొనేలా ఓ చక్కని పరిష్కారం చూసుకోగల సత్తా మనలోనే ఉందనడానికి ఈ వ్యాసం ఓ చక్కని నిదర్శనం.

**- పినాకిని, డి.వి.రెడ్డి, అనకాపల్లి**